PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామనాయుడు

జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్ రైతు

సంపుటి : 77 సంచిక 28 14.7.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బ్యాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్. ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

ముఖ్యమంత్రిలో అంతర్మథనం

స్థానిక సంస్థలలో ఘన విజయం సాధించినప్పటికీ, తెలుగుదేశం పార్టీ అంత తీవ్ర స్థాయిలో ప్రతిఘటన ఇవ్వ గలగడం భవిష్యత్తులో ప్రమాదానికి దారి తీసే విషయమని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ ఎన్నికల కోసం ఎంతో పకడ్బందీ ప్రణాళిక రచించారాయన. దాదాపు ఏడాది కాలం నుంచి ఒక క్రమంలో ఎన్నికలకు ప్రాతిపదిక తయారు చేస్తూ వచ్చారు. ఏ జిల్లాకా జిల్లాలో రైతాంగాన్ని ఆకర్షించడానికి ఏయే పథకాలు అవసరమో గుర్తించి, వాటన్నిటికీ ఎన్నికలకంటే ముందుగా శంకుస్థాపనలు చేయించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదలు పెట్టించారు. పావలా వడ్డీకి రుణాలు విరివిగా పంపకం చేయించారు. జిల్లా స్థాయిలో ఎమ్మెల్యేల మధ్య కలహాలతో పార్టీ దెబ్బ తినకుండా జాగ్రత్త పడ్డారు. మంత్రి పదవుల ఆశ చూపించి ఎమ్మెల్యేల చేత అరవ చాకిరీ చేయించారు. గెలవకుంటే మీరు నా వద్దకు రావద్దు. అని భయపెట్టేవారు. మంత్రులకూ అటువంటి సందేశమే ఇచ్చారు. ఓడిపోతే పదవులు పోతాయేమోనన్న భీతి కల్గించారు. అభ్యర్థులకు కావలసిన డబ్బు, అధికారుల మద్దతు వంటి వాటికి కొదువ లేకుండా చూశారు. ఎన్నికల ప్రచారం జరిగిన పది పదిహేను రోజులలో రోజుకు 18 గంటల పాటు టెలిఫోన్‌లో మాట్లాడుతూనే వుండినాడు ముఖ్యమంత్రి. ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా ఎప్పటికప్పుడు ఆయా ఎమ్మెల్యే నియోజకవర్గ పరిస్థితులను అంచనా వేసి, వారికి తగు జాగ్రత్తలు చెప్పారు. స్థానిక నాయకుల అవసరాలను బట్టి, ఎమ్పీటీసీ స్థాయి వ్యక్తులతో కూడా నేరుగా మాట్లాడారు. ఆశలు కల్పించారు. ఎన్నికలకు ముందుగా దాదాపు ప్రతి జిల్లాలో పర్యటించారు.

> **ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న తెలుగుదేశం పార్టీ ఒకటికి మూడు జిల్లాలలో ఆధిక్యత సాధించడం; మరొక మూడు నాలుగు జిల్లాలలో ఇంచుమించు సమస్థాయికి చేరువ కాగలగడం ముఖ్య మంత్రికి ఆందోళన కల్గిస్తున్నది. దీనికి గల కారణాలను గుర్తించను ఇద్దరు పాత్రికేయులు, నలుగురైదుగురు ఐఎఎస్ అధికారులతో ఓ రహస్య కమిటీని వేసి రెండు నెలల్లోగా నివేదిక సమర్పించాలని కోరారు.**

ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా, లోపం లేని వ్యూహం రచించినా తెలుగుదేశం పార్టీ ఒకటికి మూడు జిల్లాలలో ఆధిక్యత సాధించడం; మరొక మూడు నాలుగు జిల్లాలలో ఇంచుమించు సమస్థాయికి చేరువ కాగలగడం ముఖ్యమంత్రికి ఆందోళన కల్గిస్తున్నది.

జిల్లాల నుంచి వచ్చే నాయకులు, ఎమ్మెల్యేలు మీకిక ఎదురు లేదు, తిరుగు లేదు, తెలుగుదేశం చచ్చిన పాముతో సమానం అని ఢంబాలు పలుకుతున్నా ఆయన మాత్రం ఆ భ్రమలో పడడం లేదు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితికి ఇదొక సూచన అని; దీని నుంచి ప్రమాద సంకేతాలు గ్రహించి జాగ్రత్త పడకపోతే మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికలు చెయ్యిదాటి పోతాయని భావిస్తున్నారాయన. ఆ కోణంలో ఈ ఎన్నికల ఫలితాలను విశ్లేషించి, తగు సూచనలివ్వడానికి తనకు అంతరంగికులైన ఇద్దరు పాత్రికేయులను, నలుగురైదుగురు ఐఎఎస్ అధికారులను పిలిచి ఒక సమావేశం జరిపారు. మూడేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు ఇప్పటి నుంచే ఆందోళన ఎందుకు అన్న నిర్లక్ష్యం చూపకుండా, ఈ ఎన్నికలలో వచ్చిన ఫలితాలను బట్టి ఏయే జిల్లాలలో ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలో స్పష్టమైన సలహాలివ్వమని కోరాడు ముఖ్యమంత్రి. రెండు నెలలలోగా తనకు ఒక నివేదిక సమర్పించాలని చెప్పాడట.

ఉచిత కరెంటు అనేది రైతాంగానికి వరం వంటి పథకం. మెట్ట ప్రాంతాలలో దాని ఉపయోగం మరీ జాస్తి. వేలకోట్ల పెట్టుబడితో ప్రారంభించిన జలయజ్ఞం కూడా మెట్ట రైతులకు అమృతోపమానమైనది. కానీ అనంతపురం, ఆదిలాబాద్‌లతో పాటుగా గోదావరి జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలలో కూడా రైతులు తెలుగుదేశం పక్షం వహించినట్లు అర్థం అవుతున్నది. వారిలో ఈ మార్పు ఎందువల్ల వచ్చిందీ అర్థం చేసుకోవడానికి ప్రయత్నించమని కోరారు ముఖ్యమంత్రి.

ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలలో విశ్వాసం కల్గడం లేదా; లేక, వాటి గురించి ప్రచారం చేయడంలో విఫలమౌతున్నామా; లేక, ఆయా ప్రాంతాలలో

తరువ 7వ పేజీలో

జెసికి కెకె దౌత్యం

అనంతపురం జిల్లా పరిషత్ తెలుగుదేశం పార్టీకి మెజార్టీ జడ్పీటీసిలు రావడంతో ఆ జిల్లా మంత్రి జెసి దివాకర రెడ్డికి తీవ్ర మనస్తాపం కల్గించింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన ధైర్యం చేసి ముఖ్యమంత్రికి ముఖం కూడా చూపించలేక పోయాడు. మామూలుగా అయితే తాను రాజశేఖరరెడ్డితో సమస్థాయీ కల్గిన నేత అన్నట్లు ప్రవర్తిస్తూ వుంటారు జెసి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వీరిద్దరి మధ్య సఖ్యత వుండేది కాదు. ఒక దశలో రాజశేఖరరెడ్డి చొరవ చూపి దివాకరరెడ్డితో స్నేహం కోసం తానే కొంత తగ్గి ఆయన్ను తన ఇంటికి పిలిచి విందు ఇచ్చి మరీ మాటలు కలిపాడు. వైఎస్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా జెసి ధోరణిలో పెద్ద మార్పు లేదు. అనంతపురం జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రిని పెద్దగా లెక్క చేయకుండా తన స్వంత నిర్ణయాలు తీసుకునేవాడు. కేబినెట్ సమావేశాలలో కూడా వైఎస్‌కు ఎదురు చెప్పగలిగిన ఏకైక మంత్రి తానే అని తరచూ నిరూపించుకునే వారాయన. ఇంత స్వతంత్ర పోకడతో నడుచుకునే దివాకరరెడ్డికి, తన స్వంత జిల్లాలో కాంగ్రెస్ ఓటమి కోలుకో



తరువ 7వ పేజీలో

మూడువేళ్ల ముచ్చట తీరలేదు

చంద్రబాబు ఇక నుంచి రెండు బదులు మూడు వేళ్లు ఊపుతూ జనంలో తిరుగుతాడేమో అనుకుంటే, దివాకరరెడ్డి పుణ్యాన ఆ అదృష్టం కూడా లేకుండా పోయిందే అని జాలి నటిస్తూ వెటకారం చేస్తున్నారు కాంగ్రెస్‌వాదులు. గాంధీ భవన్‌లో ఈ జోక్ బాగా పేలుతోంది. అందరు రాజకీయ వేత్తల వలె చెయ్యి ఊపకుండా, రెండు వేళ్లు మాత్రం ఆడించడం చంద్రబాబు అలవాటు. అది విజయ చిహ్నం అని ఆయన భావన. స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం




తరువ 7వ పేజీలో



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు

జన్మదిన శుభాకాంక్షలు

ప్రచారార్భాటానికి దూరంగా... ప్రజా సమస్యలు తీర్చే మంత్రి మీరు.
అందుకే మునిసిపల్, సహకార, స్థానిక ఎన్నికల్లో వెంకటగిరిలో అద్భుత విజయాలు
మీ స్వంత మయ్యాయి. అనవసరంగా మిమ్మల్ని విమర్శించే వారి నోళ్లు మూతబడ్డాయి.
రాజ్య'లక్ష్మి' గా ఇప్పటికే రాష్ట్ర ప్రజలచే కొనియాడబడుతున్న మీరు
మండల, జిల్లా పరిషత్ ఎన్నికలలో విజయాలతో విజయ'లక్ష్మి' అయ్యారు.
ఈ సంతోష సమయంలో... మీ జన్మదినం.... మాకెంతో ఆనంద దాయకం.



బుర్లా నాగార్జునరెడ్డి
నేదురుమల్లి యువసేన

గిరిని వరించిన అదృష్టం

నెల్లూరు జిల్లా పరిషత్ ఛేర్మన్‌గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తమకు తగిన బలం లేదని తేలిపోవడంతో తెలుగుదేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి అనవసరపు పోటీకి దిగకుండా, హుందాగా రంగం నుంచి నిష్క్రమించాడు.

పదవీకాంత ఎప్పుడు ఎవరి కొగిలి కోరుకుంటుందో వూహించడం కష్టం. జీవిత పర్యంతం పార్టీ జెండాలు మోస్తూ, నిత్యం రాజకీయ కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ, ఆందోళనలు చేస్తూ తిరిగే వారి దగ్గరకు కూడా రాదు ఆ మహాతల్లి. ఎక్కడో మారుమూల ఎవరి కళ్లలో పడకుండా గుంభనంగా వుండే వారిని వెతికి తెచ్చి, వరమాల మెడలో వేస్తుంది. గోవర్ధన్‌రెడ్డి జిప ఛేర్మన్ కావడం నిజంగా అదృష్టం. నెల రోజుల క్రితం వరకు రాజకీయాలతో ఆయనకే సంబంధమూ లేదు. ఆ ఆశ కూడా ఎప్పుడూ కనపరచలేదు. ఎక్కడో హైదరాబాదులో క్షణం తీరికలేని వ్యాపారాలతో కాలం గడిపేవాడు. అటు వంటిది జిప ఎన్నికల ప్రకటన రాగానే నేదురుమల్లి జనార్దనరెడ్డి రూపంలో పదవీ లక్ష్మి వచ్చి ఆయన తలుపు తట్టింది. మధ్యలో ఏవేవో సంఘటనలు, సంచలనాలు జరిగినా, చివరకొచ్చేసరికి ఏ మాత్రం ఆయాసం లేకుండా అధికార పీఠం లభించింది.

గోవర్ధన్‌రెడ్డి ఆనం కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. ఆయన తండ్రి కాకాణి రమణారెడ్డి పొదలకూరు సమితి అధ్యక్షుడిగా పాత కాలంలో జిల్లా రాజకీయాలలో సందడి సృష్టించిన వాడే. ఆనం సంజీవరెడ్డికి రామభక్త హనుమాన్ వంటి వాడు రమణారెడ్డి. వారిద్దరి స్నేహం నలభై ఏళ్లకు పైబడి నడిచింది. సంజీవరెడ్డి ఏ పార్టీలో వుంటే, తనదీ అదే పార్టీ. ఆయన చెప్తే, అదే రాజకీయం. ఎవరు వచ్చి ఏ ఆశ చూపినా, ఎంత గట్టిగా పిలిచినా కదలలేదు, మెదలలేదు. గోవర్ధన్‌రెడ్డి అనుబంధం కూడా వారి కుటుంబంతో అంతే గాఢమైనది. ఆనం రామనారాయణరెడ్డికి గత పదిహేను ఇరవై ఏళ్లుగా హైదరాబాదులో మహారాజ పోషకత్వం



నెరపుతున్నాడు. అయితే విచిత్రంగా జిప ఛేర్మన్ పదవికి ఆయన పేరు ప్రతిపాదన ఆనం వారి నుంచి కాక, జనార్దనరెడ్డి వైపు నుంచి వచ్చింది.

పిలుపు ఎవరిదైనా, ఈ పదవికి అన్ని విధాలా అర్హుడు గోవర్ధన్‌రెడ్డి. రాజకీయ అనుభవం లేకపోయినా, రాజకీయ సంపర్కం బాగా కల్గినవాడు కావడంతో, ఈ పదవి నిర్వహణలో కొత్త అంటూ వుండక పోవచ్చు. పైగా ఇంజినీరింగ్ పట్టభద్రుడు. ప్రభుత్వ వ్యవహారాలు ఎట్లా నడుస్తాయో బాగా తెలుసు. ముఖ్యమంత్రి నుంచి క్రింది స్థాయి వరకు పార్టీలో పరిచయాలున్నాయి. స్థితిపరుడు కూడా. రాజకీయాలను జీవనాధారం చేసుకోవలసిన అవసరం లేదు. పల్లెటూరిలో పుట్టి పెరిగిన వాడు కాబట్టి, ప్రజల అవసరాలు, అలవాట్లు ఒకరు నేర్పవలసిన అవసరం లేదు. మనిషి నెమ్మదస్తుడు; తొందరపడి నోరు జారే తత్వం కాదు.

కొంచం మనసు పెట్టి పనిచేస్తే, జిల్లా పరిషత్ ఛేర్మన్‌గా చేసినంత పని వుంటుంది. గ్రామాలలో ఎంత అభివృద్ధి అయినా చేయవచ్చు. మంచినీళ్లు, పాఠశాలలు, రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువుల ఆస్పత్రులు వంటివన్నీ జిప పర్యవేక్షణలోనే నడుస్తాయి. నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నలమోతు చెంచురామానాయుడు, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వంటి వారందరూ జిప ఛేర్మన్ పదవితో జిల్లా ప్రజల అభిమానం చూరగొన్న వారే. ఎన్‌సి హయాం జిల్లా పరిషత్ చరిత్రలో ఒక స్వర్ణయుగం. ఆనాటికి రాష్ట్రంలో అత్యంత బలీయమైన మంత్రిగా వున్న ఎసి సుబ్బారెడ్డి కంటే, ఎన్‌సికే పేరు ప్రఖ్యాతులు వచ్చాయి.

అంతటి ఘనతర చరిత్రను పునరావృతం చేసే అవకాశం, అదృష్టం ఇప్పుడు గోవర్ధన్‌రెడ్డి చేతిలో వున్నాయి. మంచి పనులు చేసి, జిల్లా ప్రజల మన్ననలు అందుకోవాలి అనే సంకల్పం ఆయనకు కలిగితే మాత్రం, ఎంత ఎత్తుకైనా ఎదిగే అవకాశం వుంది.

రాజకీయంగా మాత్రం కొంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోక తప్పదు. జిల్లాలో

తొరవ 6వ పేజీలో

మండలాధికారం కోసం దిగజారారు

జిల్లా పరిషత్ ఎన్నికలను పద్ధతిగా, ప్రశాంతంగా జరిపించుకున్న రాజకీయ పార్టీలు మండల అధ్యక్ష పదవుల విషయంలో మాత్రం నానా గడ్డి కరిచి, తమ బుద్ధులన్నీ బయట పెట్టుకున్నాయి. ఎట్టిన మండలాధికారం చేజిక్కించుకోవాలన్న తపనతో అన్ని నియమాలకూ తిలోదకాలు చెప్పేశారు. అధికారమే పరమావధిగా అపభ్రంశపు పనులన్నీ చేశారు.

జిల్లాలోని మొత్తం 46 మండలాలలో ఏడు మండలాలలో ఎవరికీ మెజారిటీ రాలేదు. దానితో వాటిని దక్కించుకోవడానికి ఇరు పార్టీలు పడిన పాట్లు అన్నీఇన్నీ కావు. అయితే ఈ పరుగు పందెంలో అధికార పార్టీ కావడం కాంగ్రెస్‌కు అనుకూలించింది. అన్ని రకాల ప్రలోభాలు, పలుకుబడులు, గజకర్ణ గోకర్ణ విద్యలూ ప్రయోగించి ఐదు మండలాలను తమ వశం చేసుకున్నారు ఎమ్మెల్యేలు. ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన సీతారామపురంలో కాంగ్రెస్, టిడిపిలు ఒక అవగాహనకు వచ్చి, చెరి రెండున్నరేళ్ల పాటు అధ్యక్ష పదవి తీసుకునే ఒప్పందం కుదుర్చుకున్నారు. తోటపల్లిగూడూరు, వెంకటాచలం, సంగం మండలాలలో బిజెపితో సర్దుబాటు చేసుకున్నారు. వారికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చి, తాము అధ్యక్ష పదవులు తీసుకున్నారు. విడవలూరులో ఒక తెలుగుదేశం ఎమ్పీటీసి సభ్యురాలిని ప్రలోభపెట్టి తమ శిబిరానికి తరలించారు. విడవలూరు గ్రామం నుంచే ఎంపికైన అజిత అనే ఎమ్పీటీసి సభ్యురాలిని హైదరాబాదుకు తరలించారు కాంగ్రేయులు. అక్కడ మూడు రోజులు పెట్టి, ఎన్నిక రోజు విడపలూరు తెచ్చారు. ఆమే పార్టీ మారడం ఆమె భర్తకే ఇష్టం లేదట. అయితే ఆ మూడు రోజులు ఆమెను ఎక్కడ పెట్టిందీ అతడికి చెప్పలేదట. ఎన్నిక సమయంలో ఆమెను కలవనివ్వకుండా పోలీసు అడ్డు పడింది. దానితో ఆయన ఒక మైక్ తీసుకుని, పోలీసు కాపలాలో వెళ్తున్న ఆమెను వుద్దేశించి, నువ్వు కాంగ్రెస్‌తో కలిసిపోయి ఓటు చేస్తే విడాకులిచ్చేస్తా జాగ్రత్త అని బెదరించాడట. గ్రామస్తులు కూడా గుంపుగా చేరి అల్లరి చేశారు. కానీ ఆమె అవేమీ లెక్కచేయకుండా కాంగ్రెస్ మండలాధ్యక్షుడికి మద్దతు పలికి, తాను ఉపాధ్యక్షురాలిగా ఎన్నికై పోయారు. గతంలో తన తండ్రి ఎన్నికలలో పోటీచేస్తే టిడిపి మండల అధ్యక్ష అభ్యర్థి భాను ఆయన్ను ఓడించాడని; ఆ దిగులుతోనే తన తండ్రి కుంగిపోయాడని; అందుకు ప్రతీకారంగానే తానిపుడు ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారామె.

జలదంకిలో ఈ రగడ మరీ శృతి మించింది. అధ్యక్ష పదవికి కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య పట్టుదల పెరిగింది. స్వర్గీయ కలికి యానాదిరెడ్డి బావమరిది అయిన వెంకటసుబ్బారెడ్డి పోటీ అభ్యర్థిగా ముందుకు వచ్చాడు. ఆయనకు తెలుగుదేశం మద్దతు ప్రకటించింది. ఎమ్మెల్యే వర్గానికి చెందిన వారు ఒక కాంగ్రెస్

తొరవ 6వ పేజీలో

పంటి వైద్యానికి నిజమైన మోడల్ ఆస్పత్రి - కేర్ దంత వైద్యశాల


నెల్లూరు పొగతోటలోని కేర్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ఓ నూతన వరవడిని సృష్టించింది. అత్యాధునిక దంత వైద్య పరికరాలతో, సరికొత్త వైద్య విధానాలతో పేద మధ్య తరగతి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందిస్తూ మోడల్ ఆస్పత్రిగా నెల్లూరులో తనకంటూ ఒక



ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ఎప్పటికప్పుడు సరికొత్త వైద్య పరికరాలు, కంప్యూటర్లు మొదలుకొని దంత వైద్యానికి సంబంధించి ఎన్ని స్పెషలైజేషన్లు వున్నాయో అన్ని విభాగాలు ఇక్కడున్నాయి. నూతన వైద్య ప్రక్రియలో శిక్షణ పొందిన ఏడుగురు డాక్టర్లు అందు బాటులో వున్నారిక్కడ. ఇంత పెద్ద ఆస్పత్రిని స్థాపించడమే గాక, అంత సమర్థవంతంగా నడిపిస్తున్నాడు డాక్టర్ ఆలూరు స్వరూప్ కుమార్‌రెడ్డి. వయస్సులో చిన్నవాడైనా డాక్టర్‌గా అన్ని వర్గాల మన్ననలను పొందాడు. ఎటువంటి దంత వ్యాధినైనా నయంచేయడంలో సిద్ధహస్తుడు. ఆసియా ఖండంలో కల్లా అతిపెద్దదైన దావణగెరె కాలేజి ఆఫ్ డెంటల్ సైన్సెస్‌లో బిడియస్, ఎండియస్ చదివాడు. రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్‌లో స్పెషలైజేషన్ చేశాడు. నెల్లూరులో ఈయనే తొలి ఎండోడాంటిస్ట్. వివిధ దంత వైద్యశాలలో ప్రొఫెసర్‌గా కూడా పని చేసిన అనుభవం వుంది. ఇండియన్ ఎండోడాంటిక్ సొసైటీ జీవిత సభ్యత్వం వుంది. పలు జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనాత్మక పత్రాలు సమర్పించాడు. ఆరోగ్య సంరక్షణ కోసమే వైద్య రంగమని ఆ బాటలో పయనిస్తున్న ఉదాత్తమైన వ్యక్తి డాక్టర్ ఆలూరు స్వరూప్‌కుమార్ రెడ్డి.

కేర్ దంత వైద్యశాలలో ఫిక్స్‌డ్ పళ్లు అమర్చుటలో ఆధునిక పద్ధతులను అవలంభిస్తున్నారు. ఇక్కడ దంత పరీక్షలకు ఎలక్ట్రానిక్ డెంటల్ యూనిట్ వుంది. పంటిలోని అతి చిన్న భాగాన్ని కూడా నిశితంగా పరిశీలించడానికి ఫైబర్ ఆప్టిక్ పరికరం, రంగు మారిన పళ్ళకు ప్రత్యేక చికిత్స చేయడానికి లైట్ ఎమిటింగ్ డయోడ్ టెక్నాలజీతో పని చేసే యంత్రం వుందిక్కడ. పుచ్చిన పంటికి రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, సిరామిక్ పళ్ళు కట్టడం, రంగుమారినా, గార పట్టినా పళ్ళకు బ్లీచింగ్, కాస్మాటిక్ వినీరింగ్‌ల ద్వారా కళ తేవడం, చిగుళ్ళ సమస్యకు ఫ్లాప్ సర్జరీ, రూట్ ప్లానింగ్, ఎత్తుపళ్ళు, వంకర పళ్ళు, పళ్ళ మధ్య సందులు సరిచేయడానికి ఆర్థోడాంటిక్ క్లిప్పుల ప్రయోగం, ప్రమాదాలలో విరిగిన దవడలకు,పళ్ళకు ప్రత్యేక చికిత్స, చిన్న పిల్లలలో ఫ్లూరైడ్ థెరపి ద్వారా పుబ్బ పళ్ళ నివారణ. వంటి వైద్య సౌకర్యాలు లభిస్తాయి. పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఖర్చుతో కూడుకున్న ఆధునిక వైద్యం అందరికీ అందుబాటులో అందించడం అభినందనీయం.

స్వరూప్‌కుమార్‌రెడ్డి తోపాటు కేర్ దంత వైద్యశాలలో ఆరుగురు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటారు. చిగుళ్ళు వ్యాధులు, పళ్ళు కదలడం వంటి వాటికి డా॥మధు బాబు MDS; దవడలు, యాక్సిడెంట్ కేసు లకు డా॥శ్రీనివాస ప్రసాద్ MDS మ్యాక్సిలో ఫేషియల్ సర్జన్‌గా; ఎత్తు పళ్ళు, వంకర టింకర పళ్ళు సరిచేయుటకు, పళ్ళ మధ్య సందులు సరిచేయుటకు ఆర్థోడాంటిస్ట్‌లు డా॥నరేంద్ర MDS (చెన్నై), డా॥అశోక్ MDS (బెంగుళూరు)లు, జనరల్ ట్రీట్‌మెంట్‌కు డా॥చంద్రశేఖర్‌రెడ్డి, డా॥అనిల్ రాజులు వున్నారిక్కడ. అంతే కాకుండా వినయ విధేయతలతో మెలిగే రిసెప్షన్ విభాగం, దంత సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉచిత సలహాలు, సంప్రదింపులు ఇలా పేషంట్లు పూర్తిగా సంతృప్తి చెందేట్లు అసరమైన అన్ని వసతులు ఒకే చోట వుండటం విశేషం.



కేర్ హెల్త్ ఫౌండేషన్‌ను స్థాపించి జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా జిల్లా ప్రజలకు సేవలందిస్తున్నాడు డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి. జూలై 16న తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 1తేది నుండి 15తేది వరకు ఎక్స్‌రేలు, పళ్ళు కట్టడం వంటి ఖరీదైన ట్రీట్‌మెంట్‌లను ఉచితంగా అందిస్తున్నారు. అంతే కాకుండా మామూలు రోజులలో ప్రతి రోజూ సాయంత్రం 5 గం॥ నుండి 7 గం॥ల వరకు ఉచిత కన్సల్‌టేషన్ సదుపాయం కూడా వుంది. వీటన్నింటిని "కేర్ హెల్త్ ఫౌండేషన్" సహాయంతో నిర్వహిస్తున్నారు.

కేర్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

పొగతోట, నెల్లూరు - 1.

ఫోన్: 0861 - 2303300

అరుదైన నమ్మకం

స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించింది కాంగ్రెస్ పార్టీ. మొత్తం మండలాలు, జడ్పీటీసి, ఎమ్పీటీసి స్థానాలలో మూడింట రెండు వంతులు తన స్వంతం చేసుకున్నది. ఇరవై జిల్లా పరిషత్‌లలో విజయకేతనం ఎగురవేసింది. అసాధారణమైన గెలుపు ఇది. దీన్ని కాంగ్రెస్ గెలుపు అనడం కంటే రాజశేఖరరెడ్డి వ్యక్తిగత విజయంగా అభివర్ణించడం సబబు. ముఖ్యమంత్రిగా ఆయన రెండేళ్ల పాలనపై ప్రజలు వ్యక్తం చేసిన సంతృప్తికి సంకేతంగా దీన్ని భావించడం అతిశయోక్తి కాబోదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల చరిత్రను ఒక్కసారి మననం చేసుకుంటే ఈ గెలుపులోని ఘనత అర్థమౌతుంది.

రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై ఆశీనుడై రెండేళ్లు దాటింది. సాధారణంగా ఎన్నికైన ప్రభుత్వాలపై ప్రజలలో ఏదో ఒక రకమైన అసంతృప్తి ప్రబలడానికి ఈ వ్యవధి చాలు. అందులోనూ రాజశేఖరరెడ్డికి మిత్రుల కంటే శత్రువులు ఎక్కువ. ఆయన తప్పులను గోరంతలు కొండంతలుగా పెంచి ప్రచారం చేయడానికి పత్రికా ప్రపంచం ఎదురు చూస్తూ వుంది. ప్రతిపక్షం కంటే అధికంగా ప్రభుత్వ లోటుపాట్లను తూర్పార పడుతున్నాయి పత్రికలు.

ఈ రెండేళ్లలో రాజశేఖరరెడ్డి మీద ఎన్ని ఆరోపణలు వచ్చాయో లెక్కే లేదు. అవినీతి కథలు పుంఖాను పుంఖాలుగా ప్రచారంలోకి వచ్చాయి. నీటి పారుదల ప్రాజెక్టులు, హైదరాబాదులో ప్రభుత్వ భూముల పందారం, మైనారిటీ విద్యా సంస్థల గోల్మాల్, విద్యుత్ కర్మాగారాల యాజమాన్యాలకు వేల కోట్ల రూపాయల ప్రజాధనం పళ్లెంలో పెట్టి ఇవ్వడం వంటివి ఎన్ని వెలికి వచ్చాయో లెక్కే లేదు. పరిటాల రవి హత్యతో సహా రాయలసీమలో రాజశేఖరరెడ్డి అనుయాయుల అరాచక చర్యలు, హత్యాకాండలపై పత్రికలు సీరియల్ నవలలు ప్రచురించాయి. ముఖ్యమంత్రి పేషీతో సహా మంత్రుల కార్యాలయాలన్నీ లంచాల జలగలతో నిండిపోయి వున్నాయని ప్రచారం జరిగింది. అయితే తన మీద, తన ప్రభుత్వం మీద ఎన్ని ఆరోపణలు వచ్చినా, ప్రతిపక్షం గోల చేసినా, పత్రికలు గబ్బు పట్టిస్తున్నా పట్టించుకోకుండా తనపాటికి తాను తన ధోరణిలోనే తాననుకున్న పనులు చేసుకుంటూ పోతున్నాడు రాజశేఖరరెడ్డి. ఒక ముఖ్యమంత్రి మీద ఇంతగా దాడి చేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు; పత్రికలను ఇంతగా లెక్క చేయకుండా రాజకీయం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఇప్పటి వరకు లేడు.

జిమిర్తైము

వీరిద్దరి మధ్య సమరంలో ప్రజలు ముఖ్యమంత్రి పక్షం వహిస్తున్నారని ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. పత్రికలు వ్రాసే అవినీతి ఆరోపణలు ప్రజలు నమ్మడం లేదనడం దీని భావం కాదు. అవినీతి అనేది ఏ ప్రభుత్వంలోనైనా ఒక తప్పనిసరి పాపకార్యం అనే నిర్వేదానికి వచ్చేశారు జనం. మరొక ప్రక్క రాజశేఖరరెడ్డి అవినీతి వల్ల జరిగే నష్టం కంటే, ఆయన చేపట్టే పథకాల వల్ల తమకు కలిగే లాభానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చారు. ఉచిత విద్యుత్, కరెంటు బిల్లుల పాత బాకీ రద్దు, నీటి పారుదల ప్రాజెక్టులు, పావలా వడ్డీకి రుణాలు, రెండు వందల రూపాయల పింఛను, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు, కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతో ఆనాడు ఎన్టీఆర్ పట్ల జనంలో కల్గిన అభిమానం; ఈనాడు ఈ పథకాలన్నిటి వల్లా రాజశేఖరరెడ్డికి లాభిస్తున్నది. ఇందులో కాంగ్రెస్ పార్టీ ప్రమేయం లేదు; సోనియాగాంధీ సమ్మోహన శక్తి లేదు. ఇందిరమ్మ కుటుంబం పట్ల ప్రేమ లేదు. ఉన్నదంతా రాజశేఖరరెడ్డి మీద నమ్మకం మాత్రమే. ఆయన ప్రభుత్వంలో తమకు మంచి జరుగుతుంది అన్న విశ్వాసంతోనే, ఆయన మీద వచ్చిన ఆరోపణలన్నిటినీ ప్రక్కన పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం చేకూర్చారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు ఇటువంటి ప్రజాదరణ లభించడం అపురూపమే కాదు, అరుదైన విషయం కూడా.

ఈ నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం రాజశేఖరరెడ్డి బాధ్యత. ప్రజాదరణ, ప్రజా విశ్వాసం చాలా సున్నితమైనవి. అత్యంత చంచలమైనవి. ప్రభుత్వ విధానాలు, పోకడలు దారి తప్పుతున్నాయన్న అనుమానం ఒకసారి ప్రజలలో కలిగితే, ఎంతో పటిష్టమైన రాజకీయ కోటలు కూడా పేకమేడల పలె కుప్పకూలి పోతాయి. ఈ చారిత్రక వాస్తవాన్ని ముఖ్యమంత్రి అనుక్షణం స్మరించుకుంటూ వుండడం అవసరం. ప్రజలను ఆకట్టుకోగలిగిన పథకాలను ఆయన అమలు చేస్తూ వున్నప్పటికీ, అవినీతి విషయంలో ప్రభుత్వం అన్ని అవధులనూ మించి పోతున్నదన్నది కూడా నిజం. దీన్ని నియంత్రించుకోలేక పోతే, చేసే మంచి కంటే జరిగే కీడు అధికంగా వుంటుంది. జనం అది గ్రహించేలోగా తన ప్రభుత్వాన్ని సంస్కరించుకోగలిగితే, ప్రజాకర్షణ శక్తి కల్గిన కాంగ్రెస్ నేతగా చరిత్రలో నిలిచి పోతారాయన.

జిమిర్తైము
13-7-1956
పేజీలు: 12 వెల:0-2-0

ఏ.సి.రెడ్డి గెలుపు

బుద్ధి పూర్వకంగా కావలెనని పోటీ జేసి కార్యక్రమ ప్రకారం ఓడిపోయిన తేరే రాయప్ప గారిని –

విధికృతంగా గెలిచి తీరవలసిన అదృష్ట జాతకుడు దిగ్విజయ యాత్ర సాగించిన ఏ.సి.రెడ్డి గారిని అభినందిస్తున్నాం–

వార్డుల విభజనలోను, ఓటర్ల కుంభకోణంలోను, ప్రతిపక్షుల విమర్శనల నిజానిజాలు తేల్చుటకు కౌన్సిలర్లు కాని వారిని నిష్పాక్షికులను ముగ్గురిని ఒక కమిటీగా వేసి విచారించడం అత్యవసరమని మాయభిప్రాయం.

సిద్ధయ్యనాయుడి విజయం

విద్యుక్తంగా ఢీకొని, ఓడిపోతానని తానే జడ్జిమెంటు వ్రాసుకొని, తన తీర్పు ప్రకారం పోటీజేసి ఓడిపోయిన అతిభాషి అనపల్లి సుబ్బరామరెడ్డి గారిని –

కమ్యూనిస్టులతో కలిసినారన్న అపవాదాన్ని, తన మంచితనమనే కాశ్మీరు శాలువా క్రింద కప్పి పెట్టుకొని, తాననుకున్నట్లు బాహాటంగా గెలుపొందిన ప్రజాహైషి పశుపులేటి సిద్ధయ్యనాయుడు గారిని మేము అభినందిస్తున్నాము.

యిలిక్కైనై పోయింది గనుక ఎదుటి పక్షంలోని పెద్దలను సమాశ పరచి వ్యతిరేకత కారణాల నరసి సమయింప జేయడం బుద్ధిమంతుడైన సిద్ధయ్యనాయుడు గారి ప్రథమ కర్తవ్యం.

***

నెల్లూరు పోటీమిశ్రీషని, గూడూరు పోటీ తమ వ్యతిరేకతను తెలుపుటకేనని యెవరైనా విమర్శిస్తే దాన్ని ప్రజ్ఞా నిధులైన నిష్పాక్షిక సరసులైన పాఠకులకే వదలుతున్నాము.

50 శాతం ఫీజు క్రితం

జిల్లా డాక్టర్లు

సజ్జనుడుగా, మంచి చికిత్సకుడుగా వుండిన హేమచంద్ర గారి వీడ్కోలుకు, మంచి సర్జనైన డాక్టర్ రాజమన్నారు గారి ఆగమనానికి సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాం.

అదేం ఖర్మో మిషన్ ఆస్పత్రుల లోని ఆదరం (అది కృతికుమే యుగాగ) మన ఆస్పత్రులలో కనపడడం లేదు. ఆ యాదలాన్ని తన క్రింద ఉద్యోగ బృందంలో కల్పించి, సేవాధర్మాన్ని ప్రబోధించి, ఆస్పత్రుల ఆశయాన్ని – ప్రజా ప్రభుత్వపు నిజాయితీని వ్యక్తపరిపించురని కొత్త డాక్టర్ గారిని కోరుతున్నాము.

క్షయాస్పత్రికి ధర్మం

బైట నుంది వచ్చే రోగులకు ప్రజా విరాళాలతో వార్డుల నిర్మించనున్నారు ముఖ్యమంత్రి గోపాలరెడ్డి గారు.

బెజవాడ రామచంద్రారెడ్డి గారు ఒక వార్డు గట్టించి యిస్తానన్నాడట. సంతోషం.

నిన్న తిక్కవరపు రామిరెడ్డి గారి అభ్యర్థనతో మేనకూరు బలరామిరెడ్డి గారు, తన భార్య స్వర్గీయ శ్రీదేవమ్మ గారి జ్ఞాపకార్థం ఒక ఔట్ పేషంటు వార్డు కట్టించి యిచ్చుటకు 4వేల రూపాయలు విరాళం రామిరెడ్డి గారి వద్ద యిచ్చారట.

పుణ్యలోక ఫలావాప్యర్థం
క్షయాతురాలయ దానం
గమనార్హేనమ:

రేబాల లక్ష్యయ్య దాన వాగ్దానాలు

రేబాల లక్ష్మీనర్సారెడ్డి గారు ఈ

తరువ 10వ పేజీలో

ఎన్నికల్లో ఎవరు గెల్చినట్లు?

ఎమ్పీటీసి, జడ్పీటీసి ఎన్నికలు ఒక ప్రహసనంలా జరిగాయి. జిల్లాలో ఈ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ 50 కోట్లు ఖర్చు పెడితే, తెలుగుదేశం 30 కోట్లు ఖర్చు పెట్టి వుంటుంది. అధికారికంగా 30 కోట్ల రూపాయల మద్యాన్ని ప్రజలు తాగడం వల్ల ప్రభుత్వానికి లాభం చేకూరింది. డబ్బు, మద్యం, అధికార దర్పంతో ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేయగలవా? ఈ ఎన్నికల్లో ఎవరు గెల్చినట్లు? మద్యం, పంపిణీ చేసిన డబ్బు గెల్చినట్లా? రానురాను ఎన్నికల ప్రక్రియ ఒక ఫార్సులా మారుతుంది. ఎన్నికల కమిషన్, ప్రభుత్వం ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని నిలుపుదల చేసే చర్యలు తీసుకోకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలి పోవడం ఖాయం.

నెల్లూరు *పి.అరుణకుమారి*

గ్రామాలు – సంగ్రామాలు

మాజీ ప్రధాని నెహ్రూ గారి హయాంలో పల్లె ప్రజల సౌకర్యార్థం అధికార వికేంద్రీకరణ పేరిట స్థానిక ఎన్నికల ప్రక్రియను ప్రవేశ పెట్టారు. వీటిలో సర్పంచ్ ఎన్నికలు ఎన్నదగినవి. అయితే స్థానిక సంస్థల వ్యవస్థ ప్రస్తుతం నిర్వీర్యమై పోయింది. పొలాల పాసుబుక్కులు, జనన మరణ, కులాల సర్టిఫికేట్లు, ప్రభుత్వ పరంగా పట్టాల పంపిణీ, పంచనామాలు, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు, జనాభా లెక్కల వంటి బాధ్యతలన్నీ ఎమ్మార్వో కార్యాలయాలపై పడ్డాయి. దీని వల్ల ఏ చిన్న పని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తయ్యే పరిస్థితి లేదు. సర్పంచ్‌లకు అధికారాలు లేవు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తున్నట్లు? ప్రశాంతంగా వున్న పల్లెల్లో పగ అనే పొగ అల్లుకోవడానికి తప్ప మరోదానికి ఇవి ఉపయోగ పడడం లేదు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఎన్నికలు జరపడం ఆ తర్వాత గ్రామాల్లో చిచ్చు రేగడం తప్ప ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించలేక పోతున్న ఈ ఎన్నికలను రద్దు చేయడం ఉత్తమం.

నెల్లూరు *డా॥పెళ్లకూరు జెపి రెడ్డి*

శృంగారాంశాలపై అవగాహన అవసరం

ఎంతో కాలంగా సమాజంలో నాటుకు పోయిన కొన్ని సాంఘిక, సాంస్కృతిక ధోరణుల మూలంగా తను చెప్పినట్లే వినేటట్లు భర్తను మార్చుకోడానికి స్త్రీ ప్రయత్నించడం సర్వసాధారణం. భార్యకు చనువు నివ్వడం వంశ గౌరవ ప్రతిష్టలకు భంగకరమన్నట్లుగా భర్త భావించడం కూడా సహజమే. అందువల్ల జీవితాంతం కలిసి జీవించవలసిన దంపతుల మధ్య అనురాగం, ఆప్యాయతలు పెంపొందే అవకాశం బహు స్వల్పం. వైరుధ్యాలు మాత్రం పెరిగే అవకాశాలు మెండుగా వున్నాయి. భార్యా భర్తల మధ్య వైరుధ్యాలు ఎంత అనర్థదాయకమో అందరికీ తెలిసిన అంశమే. పైగా ఆరోగ్యవంతులను శృంగార సమస్యలకు లోను చేసే ప్రధాన కారణాలలో ఇటువంటి వైరుధ్యం కూడా ఒకటి. సెక్సాలజిస్టులు భార్యాభర్తలకు కొన్ని ప్రధాన శృంగారాంశాలపై అవగాహనను పెంపొందించి విశిష్టమైన సూచనలను పాటించేటట్లు శిక్షణనిస్తారు. తద్వారా శృంగార మాధుర్యం అధికం కావడమే గాక క్రమేణా భార్యాభర్తల మధ్య చనువు పెరిగి పరస్పరం గౌరవం, అనురాగం, ఆప్యాయతలు పెంపొందుతాయి. శృంగార సమస్యలను పరిష్కరించడంలో భార్యాభర్తల మధ్య ఇటువంటి సుహృద్భావానికి అధిక ప్రాధాన్యత వుంది. కానీ ఇటువంటి కౌన్సెలింగ్ పట్ల సమాజంలో ఏవేవో అపోహలుండడంతో శృంగార సమస్యలతో బాధపడే వాళ్లలో ఎంతోమంది కౌన్సెలింగ్ పొందలేక సతమతమవుతున్నారు.

నెల్లూరు *డాక్టర్ ఇ.రాజగోపాలరెడ్డి*

అల్లూరు విష్ణు మారాలి

ఇటీవల జరిగిన ఎమ్పీటీసి, జడ్పీటీసి ఎన్నికల్లో అల్లూరు నియోజక వర్గ పరిధిలో ఒక దగదర్తి జడ్పీటీసి స్థానాన్ని మాత్రం కాంగ్రెస్ గెల్చుకొంది. అల్లూరు, బుచ్చి జడ్పీటీసి స్థానాల్లో ఘోరంగా ఓడిపోయింది. బోగోలులో మాత్రం చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు వంద ఓట్ల

తరువ 10వ పేజీలో

జనవాణి

స్థలం ధరకే
60 అం.స్థలం - 50 అం.బిల్డింగ్

నెల్లూరు లక్ష్మీపురం మొదట్లోనే 60 అంకణముల స్థలం, అందులోని 50 అంకణముల బిల్డింగ్ అమ్మబడును. ఆలస్యం చేయక వెంటనే సంప్రదించండి.



డి.కన్నయ్య. 92464 34222

నెల్లూరు సంగతులు

దొంగలు బాబోయ్ దొంగలు

నెల్లూరు నగరంలో మోటారు సైకిళ్ల దొంగతనాలు ఎక్కువై పోయాయి. గత రెండేళ్లుగా నగరంలో 462 మోటారు సైకిళ్లు దొంగిలించుకెళ్లారని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన ఫిర్యాదులను బట్టి చెప్పవచ్చు. పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లని వారిని కలిపితే 500 మోటారు సైకిళ్లకు పైగా నగరంలో చోరీ అయ్యాయి. బాలాజీనగర్ పోలీసులు బాగా కష్టపడి 9తేది ముగ్గురు మోటారు సైకిళ్ల దొంగలను అరెస్ట్ చేసి ఆరు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకొన్నారు. మిగతా వాటి సంగతేమిటో దేవుడి కెరుక? ప్రతి రోజూ నగరంలో కనీసం రెండు మోటారు సైకిళ్లనైనా దొంగలు

500 మోటారు సైకిళ్ల చోరీ

పట్టుకెళ్తున్నారు. ఇవన్నీ కొత్త మోటారు సైకిళ్లే. పార్కింగ్ చేసిన చోటే మారుతాళాలతో వీటిని తీసి దర్జాగా వేసుక వెళ్తున్నట్లు పోలీసుల విచారణలో బయట పడింది. మోటారు సైకిళ్ల దొంగల ముఠాలో ఇద్దరు నుంచి ముగ్గురు సభ్యులుంటారు. వీరు సెల్‌ఫోన్లు పెట్టుకొని నగరంలో కొత్త బైక్‌లు పార్క్ చేసిన చోటికి వెళ్లి ఆగుతారు. ముఠాలో ఒక సభ్యుడు మారు తాళాలతో బండిని తీసే ప్రయత్నంలో వుండగా మిగతా ఇద్దరు పరిసరాలు గమనిస్తూ ఇబ్బందులు రాకుండా చూస్తారు. ఒకవేళ ఎవరైనా విషయం తెలిసి వెంబడిస్తే స్కూటర్ తీసుక వెళ్తున్న దొంగకు తెలియజేసి సందు గొందుల్లో వెళ్లిపొమ్మని సలహా యిస్తారు. చోరీ అవుతున్న మోటారు సైకిళ్లు చెన్నై తరలించి 50వేల రూపాయల విలువ చేసే బండిని పది నుంచి పదిహేను వేల మధ్య అమ్మేస్తున్నారు. ఈ డబ్బును నాలుగైదు రోజులు జల్సా చేసి మళ్లీ దొంగతనాల బాట నడుస్తున్నారు. ఈ దొంగల్లో స్కూటర్ మెకానిక్‌లు వుండడం విశేషం. పోలీసులు గట్టిగా దర్యాప్తు చేస్తే నగరంలోని మోటారు సైకిళ్ల దొంగల ముఠాలన్నీ దొరికిపోతాయి. దొంగలనుపట్టుకొనే దిశగా పోలీసులు అడుగులువేయాల్సి వుంది.

క్రీడా నిధులు స్వాహా

క్రీడాభివృద్ధి కోసం జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి అందుతున్న

తొరవ 11వ పేజీలో



ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా వీఆర్ కాలేజి నుంచి బయలుదేరిన 5కె రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులను వుద్దేశించి మాట్లాడుతున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే వివేకా, జడ్పీ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ రవిచంద్ర వున్నారు.

టీచర్ పోస్టులకు భలే గిరాకీ

మూడేళ్ల విరామం తర్వాత డియస్సీ ద్వారా ప్రభుత్వం ఈ యేడాది టీచర్ పోస్టులను భర్తీ చేస్తుండడంతో వీటికి ఎక్కడలేని గిరాకీ ఏర్పడింది. మిగతా జిల్లాలతో పోల్చుకుంటే నెల్లూరు జిల్లాలో కేవలం 556 టీచర్ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారు. దరఖాస్తులు సమర్పించేందుకు ఈనెల14తేది చివరి తేది కావడంతో 8,500 మంది వరకు నిరుద్యోగులు దరఖాస్తు చేయవచ్చనేది ఒక అంచనా. ఉన్న పోస్టులు, దరఖాస్తు చేస్తున్న వారి సంఖ్య చూస్తే ఒక పోస్టుకు 15 మంది పోటీ పడుతున్నారనవచ్చు. జిల్లాలో కేవలం 248 సెకండరీగ్రేడ్ తెలుగు టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. ఉర్దూ పోస్టులు 3, భాషా పండితుల విభాగంలో తెలుగులో 90, హిందీలో 29, సంస్కృతంలో రెండు, పిఇటి పోస్టులు 24 భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించారు. స్కూల్ అసిస్టెంట్స్ విభాగంలో లెక్కల టీచర్ పోస్టులు 27, భౌతికశాస్త్రం 13, సామాన్య శాస్త్రం 16, ఇంగ్లీషు 26, సాంఘిక శాస్త్రంలో 37 పోస్టులకు దరఖాస్తులు కోరారు. నెల్లూరులోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదైన నిరుద్యోగుల

పోస్టుకు 15 మంది పోటీ

తొరవ 11వ పేజీలో

స్పీడెక్కువైన సిటీ బస్సులు

నెల్లూరు నగరంలో ఇటీవల సిటీ బస్సుల దూకుడెక్కువయ్యింది. మితిమీరిన వేగంతో వెళ్లడంతో పాటు, ఎక్కడపడితే అక్కడ ఆపేస్తున్నారు. వీటిమూలంగా రోడ్డుపై నడిచే కార్లు, ఆటోలు, స్కూటరిస్టులు, పాదచారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నగరంలో 30 మినీ బస్సులు, మరో 30 పెద్ద బస్సులు సిటీ సర్వీసులుగా నడుస్తున్నాయి. కొన్ని మినీ బస్సుల్లో ప్రయాణీకులను ఆకర్షించను టీవిలు కూడా పెట్టారు. టీవిలు, టేపరికార్డర్ల రొద మధ్య డ్రైవర్లు వెనుక వస్తున్న, ముందు నడుస్తున్న ట్రాఫిక్‌ను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇష్టమొచ్చినట్లు డ్రైవింగ్ చేయడం

పట్టించుకోని ట్రాఫిక్ పోలీసు

వల్ల ఈ ఏడాదిన్నరగా 10 మంది సిటీ బస్సులు ఢీకొని చనిపోగా, మరో 100 మంది గాయపడ్డారు. సిటీ బస్సులు ఇష్టమొచ్చినట్లు నడుస్తున్నా ట్రాఫిక్ పోలీసులు వీటిని నియంత్రించక పోవడానికి వీటి నిర్వాహకుల నుంచి నెలసరి అందే లంచం లక్ష రూపాయలే కారణమనవచ్చు. వారానికోసారి ట్రాఫిక్ ఆర్ఐ, నగర డిఎస్పీ వ్యాన్లకు పెట్రోల్ నింపేది కూడా సిటీ బస్సుల యజమానులే. అవినీతి గడ్డి తింటుండడం మూలంగా బస్సులు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్నా, ప్రజలను ఇబ్బంది పెడుతున్నా పోలీసులు వీటి జోలికి మాత్రం వెళ్లడం లేదు. ఆటోలు, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను ఆపి కేసులు రాసి జేబులు నింపుకొంటున్నారు. సిటీ బస్సులకు తోడుగా ఆటోలు అదుపు లేకుండా నెల్లూరు రోడ్లపై నడుస్తున్నాయి. హైదరాబాద్ ట్రాఫిక్‌లో పనిచేసిన అనుభవం వున్న ఎస్పీ సూర్యనారాయణ గారు నెల్లూరు ట్రాఫిక్‌పై ఎందుకు దృష్టి కేంద్రీకరించడం లేదో అర్థం కావడం లేదు.

సమిపై దాడితో ఆగిన పెళ్లి

పెళ్లి బృందంలోని కొంతమంది వ్యక్తులు తప్పతాగి అనాలోచితంగా ప్రవర్తించడం మూలంగా 9తేది కోటమిట్ట ప్రాంతంలో భీతావహ పరిస్థితి నెలకొనడంతో పాటు షాదీమహల్‌లో జరగా

తొరవ 11వ పేజీలో

మీ జన్మదినం మాకు పర్వదినం



అభిమానానికి,
ఆత్మీయతకు
మరో రూపమైన అమృతమూర్తి మీరు,
మహిళా లోకానికే వన్నె తెచ్చిన
రాజ్యలక్ష్మి మీరు.
విద్యాశాఖకే విద్వన్మణి మీరు
మీ జన్మదినం మాకందరికీ
పండుగ దినం.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు
ప్రాథమిక విద్యాశాఖామాత్యులు



మేడా సునీల్‌కుమార్‌రెడ్డి
వెంకటగిరి ఐసీఛార్జి

అల్లం చంద్రమోహన్ రావు
మున్సిపల్ ఛైర్మన్, వెంకటగిరి



మీ ఋణం తీర్చుకోలేనిది!



బీద మస్తాన్‌రావు
టిడిపి ఆల్లూరు ఇన్‌ఛార్జి



బీద రవిచంద్ర
టిడిపి జిల్లా కార్యదర్శి



బీద గిరిధర్
జడ్పీటిసి, ఆల్లూరు

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన స్థానిక ఎన్నికల్లో నార్తుమోపూరు ఎమ్పీటిసి స్థానం నుంచి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటరు మహాశయులకు జీవితాంతం రుణపడి వుంటాను. అదే విధంగా నేను ఆల్లూరు మండలాధ్యక్షురాలినయ్యేందుకు సహకరించిన

బీద మస్తాన్‌రావు,
బీద రవిచంద్ర,

బీద గిరిధర్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఆల్లూరు మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీనిస్తున్నాను.

సదా మీ సేవలో...
రేబాల శ్రీదేవి
ఆల్లూరు మండలాధ్యక్షురాలు



జిల్లా వార్తలు

బీదబ్రదర్స్ శ్రమ ఫలించింది

గత కొన్నేళ్లుగా అల్లూరు నియోజక వర్గంలో రాజకీయాలు నడుపుతున్న బీద మస్తాన్‌రావు, రవిచంద్ర సోదరులకు ఖచ్చి, బోగోలు ప్రజలు గుర్తించినా అల్లూరు మండల ప్రజలు మాత్రం గుర్తించలేదు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీస్తున్నా అల్లూరు జడ్పీటీసి, ఎమ్పీపి స్థానాలను తెలుగుదేశం పార్టీ అలవోకగా కైవసం చేసుకోవడంతో బీద సోదరులు పడిన కష్టానికి ఫలితం లభించినట్లయ్యింది. అల్లూరు జడ్పీటీసిగా బీద సోదరుల్లో చిన్న వాడు గిరిధర్ నాలుగువేల పైచిలుకు మెజార్టీతో గెలవడంతో పాటు మండలంలోని 15 ఎమ్పీటీసిలలో 12 ఎమ్పీటీసిలను

అల్లూరులో గెలుపు అద్భుతమే

తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకొంది. ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి స్వగ్రామం అల్లూరులోనూ తెలుగుదేశం పార్టీకి మెజార్టీ ఎమ్పీటీసిలు రావడం వెనుక బీద రవిచంద్ర నడిపిన మంత్రాంగం బాగా పనిచేసింది. విష్ణుతో పాటు సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డిని సైతం ఆయన స్వగ్రామం నార్తుమోపూరులో బీద సోదరులు ఓడించగలిగారు. నార్తుమోపూరు సర్పంచ్ శంకర్‌రెడ్డి సతీమణి రేబాల శ్రీదేవి, నార్తుమోపూరు ఎమ్పీటీసి స్థానం నుంచి పోటీచేసి ప్రత్యర్థి అల్లూరు ఉపసర్పంచ్ మేడా అశోక్‌కుమార్‌రెడ్డి సతీమణి నిరూపపై ఘన విజయం సాధించడంతో పాటు అల్లూరు మండలాధ్యక్షురాలి పదవి చేపట్టారు. అల్లూరులో తెలుగుదేశం పార్టీ విజయం కాంగ్రెస్ పార్టీని బిత్తరపోయేలా చేసింది. ఓటమికి గల కారణాలను విష్ణు గుర్తెరిగి తనతో పాటు ముఖ్య అనుచరుల పద్ధతుల్లో మార్పు తీసుకోరాకుంటే అల్లూరు రాజకీయాల్లో పెనుమార్పులు తప్పేట్లు లేవు.



నెల్లూరులోని కెఎస్.వ్యాస్ పోలీసు పాఠశాలలో విద్యార్థులకు చికెన్ గున్యా వ్యాధి నివారణకు హోమియో మందు ఉచితంగా పంపిణీ చేస్తున్న నగర డిఎస్పీ డి.వి.కన్నాజీరావు.

రాజ్యలక్ష్మమ్మకు తిరుగులేదు

వెంకటగిరి నియోజక వర్గ పరిధిలోని అన్నీ జడ్పీటీసి, మండలాధ్యక్ష పదవులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడంతో చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ ప్రతిష్ట పెరిగింది. వెంకటగిరి జడ్పీటీసిగా బుట్ల నారాయణమ్మ 1144 ఓట్లు, డక్కిలిలో నెలబల్లి రాజేశ్వరి 649 ఓట్లు, ఓజిలిలో ముమ్మడి సుమ 739 ఓట్లు, బాలాయపల్లిలో చెరుకూరు రామచంద్రయ్య 502 ఓట్ల మెజార్టీతో గెల్చారు. డక్కిలి, ఓజిలి, బాలాయపల్లిల్లో తెలుగుదేశం పార్టీ గట్టి పోటీ ఇచ్చినా అంతిమంగా రాజ్యలక్ష్మమ్మ అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ నిలువరించలేక పోయారు. వెంకటగిరి నియోజక వర్గం పరిధిలోనికి సైదాపురం జడ్పీటీసి స్థానం నుంచి గోవర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా గెలవడమే గాకుండా జడ్పీ ఛేర్మన్ కావడం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. నియోజక వర్గంలోని

తొరవ 11వ పేజీలో

మండలాధ్యక్షురాలైన స్టూడెంట్

ఇందుకూరుపేట మండలాధ్యక్షురాలిగా నెల్లూరు డికెడబ్ల్యు కాలేజిలో బిఏ రెండో సంవత్సరం చదువుతున్న కాసా రాధమ్మ ఎన్నికయ్యింది. ఇందుకూరుపేట మండల పరిషత్ అధ్యక్ష స్థానాన్ని ఎస్సీ కులానికి రిజర్వు చేశారు. కొరుటూరు ఎమ్పీటీసి స్థానం నుంచి రాధమ్మ కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందింది. కాలేజి విద్యార్థినిని మండల పీఠంపై కూర్చోబెడితే ఎలా అని తర్జన భర్జనలు జరిగినా ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాధమ్మ వైపే మొగ్గారు. ఇందుకూరుపేటలోని వశిష్ట జూనియర్ కాలేజిలో రాధమ్మ ఇంటర్మీడియట్ చదివింది. చదువుతో పాటు రాజకీ

ఇందుకూరుపేటకు గుర్తింపు

యాల్లో కొనసాగుతానంటుంది రాధమ్మ. బెస్ట్ ఆఫ్ లక్ రాధమ్మ!

పెళ్లకూరులో ఓటమికి కారకులెవరు?

జడ్పీటీసి ఎన్నికలో పెళ్లకూరు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఓటమికి సూళ్లూరుపేట ఎమ్మెల్యేల నెలవల సుబ్రహ్మణ్యం బాధ్యుడన్న ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పెళ్లకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. పెళ్లకూరు మండలంలో 10 ఎంపిపి సెగ్మెంట్లు వున్నాయి. మూడు ఎంపిపి సెగ్మెంట్లు సూళ్లూరుపేట నియోజక వర్గంలో వుండగా మిగతా ఏడు ఎంపిటీసి స్థానాలు చిత్తూరు జిల్లాలోని సత్యవేడు నియోజక వర్గంలో వున్నాయి. సత్యవేడు ఎమ్మెల్యే నారాయణ

తొరవ 11వ పేజీలో

జన్మదిన శుభాకాంక్షలు




ప్రజాభ్యుదయపథంలో అలుపెరగని బాటసారి
రాజకీయ సమరాంగణాన అపజయమెరుగని వీరనారి
జన సమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు
శ్రీమతి **నేదురుమల్లి రాజ్యలక్ష్మి** గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు



వంకి పెంచలయ్య
కాంగ్రెస్ నాయకులు, నెల్లూరు

శుభాభినందనలు



స్నేహశీలి, నిత్యకృషీవలుడు, మిత్రుడు
శ్రీ **కాకాణి గోవర్ధనరెడ్డి** గారు
నెల్లూరు జిల్లా పరిషత్ ఛేర్మన్‌గా పదవినలంకరించిన సందర్భంగా
వారికివే మా **హార్థిక శుభాభినందనలు.**
వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని
కోరుకుంటూ...

వంకి పెంచలయ్య
కాంగ్రెస్ నాయకులు, నెల్లూరు

నెల్లూరు వుబ్బులు

సోమిరెడ్డిని గేలిచేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి

పెళ్లకూరు జడ్పీటీసి సభ్యునిగా తన ప్రత్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జడ్పీ మీటింగ్‌లో హాల్‌లో తాను కూర్చొన్న బల్లను సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి చరచి గేలిచేసే ప్రయత్నం చేశారు. చంద్రమోహన్‌రెడ్డి కూడా రాజకీయాల్లో ధక్కామొక్కీలు తిన్నవాడు కావడంతో వేదిక దిగి నేరుగా ప్రభాకర్‌రెడ్డి వద్దకు వచ్చి చేయి కలిపి నాకు ఇక్కడా అభిమానులున్నారేనని చమత్కరించారు. ఈ సమయంలోనే రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డిని అభినందించారు.

షిర్డి సాయిబాబా గురుపూర్ణిమ ఉత్సవాలు

నెల్లూరు ట్రంకురోడ్డులోని షిర్డి సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు 11తేది ఘనంగా ప్రారంభమయ్యాయి. 21తేది వరకు ఇవి జరుగుతాయి. 17తేది రాత్రి బాబా నగరోత్సవం, 21తేది అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా ఉదయం జరుగుతున్న మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సహస్రనామ పూజల్లో ప్రతినిత్యం వందలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. 11తేది జిల్లా కలెక్టర్ రవిచంద్ర దంపతులు మందిరంలో ప్రత్యేక పూజ చేసి అన్నదానం చేశారు. ప్రతిరోజు సాయంత్రం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు చేస్తున్న రామాయణ ప్రవచనం భక్తులను ఆకట్టుకొంటుంది.

నెల్లూరులో వైఎస్ జన్మదినం

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని 8తేది నెల్లూరులో రాష్ట్ర కాంగ్రెస్ పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ మందా బాబ్జీ ఘనంగా జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వభారతి అంధుల పాఠశాలలోని పిల్లలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దువ్వూరు శ్రీధర్‌రెడ్డి, శరత్‌కుమార్, డి.వెంకటేశ్వర్లు, ఆజమ్, జనార్దన్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మరణాలు

ఇందుకూరుపేట కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడిగా తొమ్మిదేళ్లు పనిచేసి

తొరవ 7వ పేజీలో

అదృష్టం

2వ పేజీ కొరవ

ఇప్పుడున్న ఎమ్మెల్యేలు ఎవరికి వారు రాజుల వలె వెలుగొందుతున్నారు. తమ తమ నియోజక వర్గాలలో ఈగ కదలాలన్నా తమ అనుమతి కావాలని శాసిస్తున్నారు. కేవలం వారి మాట విని, వారు చెప్పిన పనులు మాత్రమే చేస్తే గోవర్ధన్‌రెడ్డి పేరు సోదిలోకి కూడా మిగలదు. ఎమ్మెల్యేలతో లాక్యంగా వ్యవహరిస్తూ, జిల్లా అభివృద్ధికి ఒక ప్రణాళిక ప్రకారం కృషి చేయగలిగితేనే ఆయన పదవికి సార్థకత.

మండలాధికారం

2వ పేజీ కొరవ

సభ్యుడిని బలవంతంగా కారులో ఎక్కించుకుని వెళ్లారు. అది చూసి, తెలుగుదేశం నేతలు మరి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్పీటీసి సభ్యులను తమ కారులలో ఎక్కించుకుని వెళ్లారు. ఈ కిడ్నాప్ డ్రామా వల్ల ఇరు పార్టీల మధ్య వుద్రిక్తత పెరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేయవలసి వచ్చింది. ఒకదశలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు చుట్టుముట్టి దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించారు. పోలీసు మెళుకవతో వ్యవహరించి ఆ ప్రమాదం తప్పించింది.

అయితే విచిత్రంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా పోలీసు మీద దాడి మొదలు పెట్టారు. తెలుగుదేశంతో తమ ఎమ్పీటీసి సభ్యులు వెళ్లడాన్ని వారు జీర్ణించుకోలేక, తమ చేతకాని తనానికి పోలీసును నిందిస్తున్నారు. ఒట్టి నిందలే కాదు. మాగుంట పార్వతమ్మ, ఆనం రామనారాయణరెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కందుకూరు మహీధర్‌రెడ్డి, జడ్పీ ఛేర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఛేర్మన్ చెంచలబాబు యాదవ్, డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి తదితరులంతా పొలోమని కావలి వెళ్లి నాలుగు గంటల సేపు పోలీసులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. పోలీసు అధికారులదే తప్పని తేల్చడంతో పాటు, వారి మీద చర్య తీసుకోవాలని గోల చేశారు. ఎస్పీ, జాయింట్ కలెక్టర్ కావలి వెళ్లి, వారిని బ్రతిమలాడి ఆందోళన విరమింపచేయవలసి వచ్చింది. జిల్లాలో తతిమా చోట్ల తమ పార్టీ నేతలు టిడిపి ఎమ్పీటీసి సభ్యులను ఎత్తుకెళ్లడం తప్పుగా కన్పించని ఎమ్మెల్యేలకు, ఇక్కడ మాత్రం కొంపలు మునిగి పోయాయన్న భావన కల్గడం విచిత్రం. ఈ రగడ వల్ల అధ్యక్ష ఎన్నిక వాయిదా పడిపోయింది.

వరికుంటపాడు, పెళ్లకూరు మండలాలలో మాత్రం ఇటువంటి ఒప్పందాలు, లాలూచీలు కుదరలేదు. బొమ్మా బొరుసు వేసి అధ్యక్షులను నిర్ణయించవలసి వచ్చింది. వరికుంటపాడులో కాంగ్రెస్, పెళ్లకూరులో టిడిపి అభ్యర్థులను అదృష్టం వరించింది.

మొత్తం మీద జిల్లాలో 32 చోట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గెలిచారు. తెలుగుదేశానికి పది మాత్రమే దక్కాయి. సిపిఎం అభ్యర్థులు మూడు చోట్ల ఈ పదవులు పొందగలగడం విశేషం. వాటిలో నెల్లూరు రూరల్ ప్రత్యేకమైనది. జిల్లాలోని మండలాలన్నీ ఒక ఎత్తు, ఇదొక్కటే ఒక ఎత్తు. అంత కీలకమైన మండలంలో పరస్పరం రెండుసార్లు ఎర్రజెండా ఎగుర వేయగలగడం వారి అదృష్టం క్రిందనే లెక్క.


2006 ఎమ్పీపి ఎన్నికల్లో విజేతలు

ప.సం.	ఎమ్పీపి స్థానం		విజేత పేరు	పార్టీ
1.	ఎ.ఎస్.పేట	(ఎస్సీ మహిళ)	జి.చిన్నమ్మ	కాంగ్రెస్
2.	ఆత్మకూరు	(బిసి మహిళ)	సి.హైమావతి	కాంగ్రెస్
3.	అనంతసాగరం	(జనరల్)	వి.పట్టాభిరామిరెడ్డి	కాంగ్రెస్
4.	రాపూరు	(బిసి)	ఐ.సూర్యప్రకాశం	కాంగ్రెస్
5.	కలువాయి	(బిసి మహిళ)	ఎస్‌డి మంజూరాబీ	కాంగ్రెస్
6.	చేజర్ల	(జనరల్)	ఎ.శ్రీనివాసులు	కాంగ్రెస్
7.	పొదలకూరు	(ఎస్సీ)	వి.మహేంద్ర	కాంగ్రెస్
8.	ముత్తుకూరు	(బిసి మహిళ)	ఎం.లక్ష్మమ్మ	టిడిపి
9.	వెంకటాచలం	(జనరల్ మహిళ)	పి.వరలక్ష్మి	కాంగ్రెస్
10.	నెల్లూరురూరల్	(బిసి)	పి.చంద్రమౌళి	సిపిఎం
11.	టి.పి.గూడూరు	(జనరల్)	టి.శ్రీనివాసులురెడ్డి	కాంగ్రెస్
12.	ఇందుకూరుపేట	(ఎస్టీ)	కె.రాధమ్మ	కాంగ్రెస్
13.	గూడూరురూరల్	(జనరల్)	ఎం.విజయకుమార్‌రెడ్డి	టిడిపి
14.	మనుబోలు	(జనరల్)	సిహెచ్ పట్టాభిరామిరెడ్డి	కాంగ్రెస్
15.	చిల్లకూరు	(జనరల్)	డి.మధుసూదన్‌రెడ్డి	కాంగ్రెస్
16.	వాకాడు	(జనరల్)	డి.మధుసూదన్‌రెడ్డి	కాంగ్రెస్
17.	కోట	(ఎస్టీ)	ఎం.పవన్‌కుమార్	టిడిపి
18.	చిట్టమూరు	(ఎస్టీ మహిళ)	ఎస్.రమణమ్మ	టిడిపి
19.	నాయుడుపేట	(బిసి)	కె.ధనలక్ష్మి	కాంగ్రెస్
20.	పెళ్లకూరు	(బిసి మహిళ)	టి.లీలావతి	టిడిపి
21.	ఓజిలి	(జనరల్)	ఎం.ఇందిరమ్మ	కాంగ్రెస్
22.	సూళ్లూరుపేట	(జనరల్ మహిళ)	పి.కవిత	టిడిపి
23.	దొరవారిసత్రం	(బిసి)	పి.చెంగయ్య	కాంగ్రెస్
24.	డక్కిలి	(బిసి)	ఇ.చెంచయ్య	కాంగ్రెస్
25.	బాలాయపల్లి	(జనరల్ మహిళ)	వి.సౌజన్య	కాంగ్రెస్
26.	వెంకటగిరి	(ఎస్సీ)	డి.సుబ్బయ్య	కాంగ్రెస్
27.	తడ	(జనరల్)	ఎస్.అన్నాకిలి	కాంగ్రెస్
28.	బుచ్చిరెడ్డిపాళెం	(ఎస్సీ మహిళ)	కె.విజయమ్మ	సిపిఎం
29.	సంగం	(ఎస్సీ)	బి.మస్తానమ్మ	కాంగ్రెస్
30.	అల్లూరు	(జనరల్ మహిళ)	ఆర్.శ్రీదేవి	టిడిపి
31.	దగదర్తి	(జనరల్ మహిళ)	జి.శ్రీనివాసమ్మ	కాంగ్రెస్
32.	విడవలూరు	(జనరల్)	ఓ.నాగేశ్వరరావు	కాంగ్రెస్
33.	కొడవలూరు	(ఎస్టీ)	పి.నాగభూషణం	సిపిఎం
34.	కోవూరు	(బిసి)	ఇ.కృష్ణయ్య	టిడిపి
35.	బోగోలు	(జనరల్)	ఆర్.వెంకురెడ్డి	టిడిపి
36.	జలదంకి	(జనరల్)	ఎన్నిక జరగలేదు.	
37.	కావలి	(జనరల్ మహిళ)	డి.శాంతమ్మ	కాంగ్రెస్
38.	కొండాపురం	(బిసి)	వై.వెంకట్రావు	కాంగ్రెస్
39.	కలిగిరి	(ఎస్సీ మహిళ)	ఎన్.జయమ్మ	కాంగ్రెస్
40.	వింజమూరు	(బిసి)	సిహెచ్ భాగ్యలక్ష్మి	టిడిపి
41.	మర్రిపాడు	(ఎస్సీ)	పి.వెంకటేష్	కాంగ్రెస్
42.	దుత్తలూరు	(ఎస్సీ)	బి.యోహాన్	కాంగ్రెస్
43.	వరికుంటపాడు	(ఎస్సీ మహిళ)	ఎస్.చంద్రమ్మ	కాంగ్రెస్
44.	ఉదయగిరి	(ఎస్సీ)	ఎస్.బాలయ్య	కాంగ్రెస్
45.	సీతారామపురం	(ఎస్సీ)	ఎన్.అబ్రహాం	కాంగ్రెస్
46.	సైదాపురం	(బిసి)	ఎం.రవికుమార్	కాంగ్రెస్

మొత్తం ఎమ్పీటిలు : 46

కాంగ్రెస్: 32 తెలుగుదేశం: 10 సిపిఎం: 3 జలదంకి ఎన్నిక జరగలేదు.

ఉత్తరక్రియలు



డా॥ ఆలూరు వెంకటరమణారెడ్డి గారు
B.V.Sc., M.B.B.S

మా ఇంటి దైవం, ఆశాజ్యోతి,
మానవత్వం మూర్తీభవించిన మహా మనిషి

డా॥ ఆలూరు వెంకటరమణారెడ్డి గారు

తే9-7-2006ది ఆదివారం నాడు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ... వారి

ఉత్తరక్రియలు

తేది 18-7-2006 మంగళవారం నిలుపు (రాత్రి)
తేది 19-7-2006 బుధవారం ఎత్తురేవు

కోవూరు పాటూరు రోడ్డులోని రాజరాజేశ్వరి దేవాలయం దగ్గరలోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

కుమారులు - కోడళ్లు	మనుమలు - మనుమరాళ్ళు
ఆలూరు భానుప్రసాద్‌రెడ్డి - మాధవి	ఆదిత్య
ఆలూరు హరికృష్ణారెడ్డి - కౌసల్య	విష్ణు - శ్వేత
కుమార్తె - అల్లుడు	
నీరజ - గుండాల రమేష్‌రెడ్డి	రాజేష్

శుభాకాంక్షలు



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు



మహిళాభ్యుదయానికి
మహిళల్లో సమర్థతకు, సాధికారతకు
రాజకీయ సమరాంగణాన రాణింపుకు
నిలువెత్తు దర్పణం మీరు. మీ జన్మదినం మహిళలందరికీ స్ఫూర్తి దాయకం.



శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ, నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

ఈనాడు

12వ పేజీ కొరవ

రామోజీరావు గారు మాత్రం దాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకు కంటే నమ్మకంగా నడుపుతున్నారు. కొన్నివేల మంది సభ్యులున్న ఆ చిట్‌ఫండ్‌కు సంబంధించి ఇప్పటి వరకు ఒక్క సభ్యుడి నుంచి కూడా ఫిర్యాదులు లేవంటేనే, దాని నిర్వహణలోని సమర్థతను అర్థం చేసుకోవచ్చు. అయితే, సభ్యులు చిట్ పాడిన తర్వాత, వారికి చెల్లింపు జరిపేలోగా ఆ మొత్తాన్ని ఫైనాన్స్ కంపెనీకి తరలించడం ఆయన అలవాటట. అది ఎంతవరకు నిజమో తెలియదు. చిట్ పాడిన వారు కంపెనీ అడిగిన పత్రాలు, హామీదారులను సమకూర్చుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈలోగా వృథాగా వుండడం ఎందుకని ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ వుండవచ్చు. ఇట్లా తరలించిన మొత్తాలు వందల కోట్లలో వుంటాయని అంచనా. ఇవన్నీ రామోజీరావు గారికి వడ్డీలేని రుణాల క్రింద లెక్క. వాటికి గండికొడితే, ఆయన ఆర్థికంగా ఇబ్బందులలో పడుతారని రోశయ్య ఈ వ్యూహం పన్నినట్లున్నారు.

మరొక ప్రక్క చంద్రబాబు అధికారంలో వున్న తొమ్మిదేళ్లలో వివిధ రాజకీయ సంఘటనలను ఈనాడు చిత్రీకరించిన తీరును అధ్యయనం చేసి, ఇప్పుడు అవే సంఘటనలు జరిపినప్పుడు అదే పత్రిక వ్రాస్తున్న పోకడను ప్రజలకు తెలియ చెప్పాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రికి ఎంతో ఆంతరంగికులైన వట్టి వసంత్ కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ బాధ్యత స్వీకరించారు. అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలో టిడిపి సభ్యులను తమ వైపు తిప్పుకున్నందుకు ఈనాడు దినపత్రిక కాంగ్రెస్‌ను తిట్టిపోసింది. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినట్లు చిత్రీకరించింది. అయితే గతంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎంపికలో ఇదే తప్పు చేసిన తెలుగుదేశం పార్టీని మాత్రం అప్పట్లో ఈనాడు దినపత్రిక ఆకాశానికెత్తి పొగిడింది. వ్యూహాత్మకంగా జిపను స్వాధీనం చేసుకున్నారని ప్రశంసించింది. ఇటువంటి ద్వంద్వ అభిప్రాయాలు ఈనాడు పాత పత్రికలు తిరగ వేస్తే కోకొల్లలుగా దొరుకుతాయని; వాటన్నిటినీ బయటపెట్టి, ఆ పత్రిక పక్షపాతాన్ని ప్రజలకు రుజువు చేయడం ద్వారా పాఠకులలో ప్రతిష్ట దెబ్బతీయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

అటు ఆర్థికంగా, ఇటు వార్తల విశ్వసనీయత పరంగా ఈనాడుపై విస్తృత స్థాయిలో యుద్ధం నడిపించాలని వీరు భావిస్తున్నారు.

కెకె దౌత్యం

మొదటి పేజీ కొరవ

లేని దెబ్బగా పరిణమించింది. తతిమా రాష్ట్రమంతా కాంగ్రెస్ ప్రభంజనం వీచి, తన జిల్లాలో మాత్రమే ఈ పరిస్థితి ఎదురు కావడంతో ముఖ్యమంత్రికి ముఖం చూపడానికి సిగ్గు పడ్డారాయన.

ఎన్నికలలో ఓడినా జిపను గెల్చుకుని తన సత్తా చూపించాలని భావించినా అందుకు స్వతంత్రించి తానే నిర్ణయం తీసుకోవడానికి ధైర్యం లేక; పిసిసి అధ్యక్షుడు కెకెను ఇంటికి పిలిచి; భోజనం పెట్టి, తన వ్యూహాన్ని ముఖ్యమంత్రి చెవిలో వేసి, అనుమతి ఇవ్వమని కోరాడట. కెకె రాయబార సందేశాన్ని విన్న వైఎస్ మొదట అందుకు ఒప్పుకోలేదు. ఇప్పటికే దివాకరరెడ్డి మాటలు, వ్యాఖ్యల వల్ల తనకు చాలా ఇబ్బందులు వచ్చాయని; ఈ వ్యూహం ఏ మాత్రం బెడిసి కొట్టినా రాష్ట్రమంతా రచ్చ రేగి పోతుందని హెచ్చరించారట ముఖ్యమంత్రి. దానితో అదే జిల్లాకు చెందిన మరొక మంత్రి రఘువీరారెడ్డి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి, ఆయనకు నచ్చచెప్పి అనుమతి తీసుకుని వచ్చారు. వ్యూహం ఫలించి, టిడిపి జిప సభ్యులను టోకున కొనుగోలు చేయడంతో పాటు, జిప ఛైర్మన్ పదవిని కాంగ్రెస్ పరం చేయగలగడంతో దివాకరరెడ్డికి పెద్ద ఉపశమనం లభించింది. క్రింద పడ్డా పైచెయ్యి తనదే అని నిరూపించుకున్న తర్వాత ధైర్యంగా కేబినెట్ సమావేశానికి వచ్చారాయన.

అంతర్మథనం

మొదటి పేజీ కొరవ

రాజకీయ పరమైన పొరపాట్లు ఏమైనా జరిగాయా అని విశ్లేషించమని సూచించారు.

రానున్న మూడేళ్ల పాటు పత్రికలు, టీవి ఛానళ్లు తమపై జరిపే దాడిని ఎట్లా ఎదుర్కోవాలి అన్న విషయం కూడా తీవ్రంగా పరిశీలించవలసి వుందని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి. ఇప్పుడున్న పత్రికలు ఇక మనం ఏమి చేసినా మన దారికి రావు; వారి నుంచి సహకారం ఆశించడం వ్యర్థం. ఆ పత్రికలు అట్లనే వార్తలు వ్రాసినా జనంలో మన పట్ల వ్యతిరేక భావనలు కల్గకుండా వుండేందుకు ఏమి చర్యలు తీసుకోవాలి అన్నది పరిశీలించండి అన్నారాయన.

మరొక ప్రక్క తెలుగుదేశం పార్టీలో కూడా ఇటువంటి అంతర్మథనమే జరుగుతున్నది. గత రెండు సంవత్సరాలుగా రాజశేఖరరెడ్డి ప్రభుత్వంపై ముప్పేట దాడి జరిపి; లెక్కలేనన్ని అవినీతి కుంభకోణాలు, అరాచక చర్యలను వెలికి తీసినా ప్రజలు కాంగ్రెస్‌ను మాత్రమే ఎందుకు సమర్థిస్తున్నారు అన్నది అంతుబట్టడం లేదని వాపోతున్నారు తెలుగుదేశం నేతలు. ప్రతిపక్షంగా ఇంతకంటే తాము చేయగలిగింది ఏమి వుంది అన్నది వీరి ప్రశ్న. సాంప్రదాయకంగా తెలుగుదేశం కంచుకోటల వంటి ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలతో పాటు; గుంటూరు, ప్రకాశం జిల్లాలలో కూడా అంత ఎదురుదెబ్బ తగలడం వీరు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇంక ఏమి చేస్తే జనం మనల్ని నమ్ముతారు, తిరిగి మన వద్దకు వస్తారు అన్న ప్రశ్నలకు వీరికి సమాధానాలు దొరకడం లేదు.

ముచ్చట తీరలేదు

మొదటి పేజీ కొరవ

పార్టీకి మూడంటే మూడు జిల్లా పరిషత్‌లలో మాత్రమే గెలుపు లభించింది కాబట్టి, ఆయన రెండు బదలు, మూడు వేళ్లు ఊపుతాడనుకున్నామని; కెకె భాషలో కాంగ్రెస్ పార్టీ జాదూ చేసి అనంతపురం జిపను గద్ద వలె తన్నుక పోయింది కాబట్టి, ఆయనకా అదృష్టం లేకుండా పోయింది అన్నది ఈ వెటకారం సారాంశం.

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

రైతుల హృదయాల్లో నిలచిన దండు సురేంద్రరెడ్డి(49), 20తేది నెల్లూరులో మరణించారు. ఆయనకు భార్య, కుమారుడున్నారు.

***

జిల్లా బొందిలి సంఘం అధ్యక్షుడు భీమ్‌రాజ్‌సింగ్(53), 6తేది నెల్లూరులో మరణించారు. ఈయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

ఆత్మీయులను కోల్పోయిన పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి.

జీవస్రదాతకు సజలనయన ప్రణామం!



13 సంవత్సరాలు గడిచిపోయాయి - ఈ 13 సంవత్సరాలు పదమూడు యుగాలుగా కన్నిస్తున్నాయి. తుది శ్వాస విడిచే వరకు పత్రికా సంపాదకత్వమే తన ప్రాణంగా భావించి, పత్రిక భవిష్యత్తు కోసం జీవితం పణంగా పెట్టిన జమీన్‌రైతు జీవ ప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి గారి ఎడబాటు - ఎన్నేళ్లు గడిచినా దుర్భరం గానే కన్నిస్తున్నది. 13వ వర్ధంతి సందర్భంగా నజల నయనాలతో ఆయన్ను స్మరించుకొంటున్నాము; ప్రణమిల్లు తున్నాము.

- జమీన్‌రైతు కుటుంబం

జమీన్‌రైతు

పాగతోట, నెల్లూరు - 524 001

చందా

సంవత్సరానికి రూ.150లు


విదేశాలకు రూ.850లు

చందా ఎంఓ/డిడి ద్వారా మాత్రమే పంపండి. చెక్కులు స్వీకరించబడవు.

జై తెలుగు దేశం



జై చంద్రబాబు



బీద మస్తాన్‌రావు

కృతజ్ఞతాభివందనములు

పార్టీ పై విశ్వాసంతో ...

ఓట్లేసి గెలిపించిన అల్లూరు మండల సోదర సోదరీమణులకు,
తెలుగుదేశం - సి.పి.యమ్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, స్నేహితులకు శ్రేయోభిలాషులకు పేరు పేరున
హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.






బీద రవిచంద్ర



బీద గిరిధర్
అల్లూరు జెడ్.పి.టి.సి సభ్యుడు



జడ్పీ ఛైర్మన్ ఎన్నికకు బయలుదేరే ముందు జనార్దనరెడ్డి, మంత్రులు రాజ్యలక్ష్మమ్మ, పనబాక లక్ష్మిలకు సమన్వయిస్తున్న గోవర్ధన్‌రెడ్డి.



పెళ్లకూరు జడ్పీటిసిగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న కలెక్టర్ రవిచంద్ర.

జడ్పీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక

ఈశాన్య స్థలాల భ్రష్టత!

సిహెచ్.గణపతి విశాఖపట్నం

* *ఈశాన్య భ్లాకు తెగిపోవడం అంటే ఏమిటి? ఫలితాలు చెప్పండి?*

స్థలానికి తూర్పు, ఉత్తరం వీధులు స్థలం వద్దకు వచ్చి ఆగిపోవడాన్ని ఈశాన్యం భ్లాకు తెగిపోవడం అంటారు. వీటి వల్ల ఆర్థికం, స్త్రీ అనారోగ్యం, యజమానికి అగౌరవం ప్రాప్తిస్తాయి.

సి.అయ్యన్నపాత్రుడు విశాఖపట్నం

* *ఈశాన్యం ప్లాటు మంచి చెడ్డలు వివరిస్తారా? భ్లాకు ఎన్నిరకాలు?*

ఒక స్థలానికి తూర్పు, ఉత్తరాలు రోడ్లు ఆ స్థలాన్ని దాటి వెళ్లినట్లయితే, ఆ స్థలం ఈశాన్యం భ్లాకు అవుతుంది. ఈ వీధులు అలాగే నిటారుగా వెళ్లడం, స్థలం దగ్గర ఆగిపోవడం అని రెండు రకాలుగా వుంటాయి. స్థలం దగ్గర వీధులు ఆగిపోవడం మంచిది కాదు.

పి.జాహ్నవి గూడూరు

* *ఇంట్లో ఎవరూ చేరడం లేదు. వాయువ్యం పనస చెట్టు కారణమని కొట్టించి వేశాము.*

ఇంట్లో ఎవరూ చేరలేదంటే వాస్తు దోషం వున్నట్లే! చెట్టును అనవసరంగా కొట్టించారు.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 6532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

ఐ.ప్రసాదరావు హైదరాబాద్

* *ఆగ్నేయం, వాయువ్యం, నైరుతిల్లో సెప్టిక్ ట్యాంకు పైన లెట్రిన్ బాత్రూములు వంద శాతం వుంటాయి. అది తప్పెలా అవుతుంది?*

పై దిక్కుల్లో సెప్టిక్ ట్యాంకులుండటం మహాదోషమే! ఆ వందశాతం వాళ్లు వాస్తు దోషాలు అనుభవిస్తూనే వుంటారు.

డి.వీరభద్రం సికింద్రాబాద్

* *నాకు వాస్తు పైన నమ్మకం లేదు. కానీ ఇంట్లో చేరేవాళ్లు వాస్తు అడుగుతున్నారు?*

మీకున్న నమ్మకాన్ని గురించి వాళ్లకు చెప్పేయండి. మీలాంటి వాళ్లెవరైనా మీ ఇంట్లో చేరకపోతారా?

ఎస్.లావణ్యారావు నెల్లూరు

* *మాది దక్షిణపు ఇల్లు. తూర్పు, ఉత్తరం స్థలం సమంగా వుంది. అయినా కలిసి రావడం లేదు.*

తూర్పు, ఉత్తరాలు స్థలం సమంగా వుండకూడదు. రెండింటిలో ఏదో ఒక దిక్కులో స్థలం పెరగాలి. ఈ దోషం వల్లే మీకు కలిసి రావడం లేదు.




సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అభినందిస్తున్న రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి.



జనార్దనరెడ్డి ఇంటి నుంచి జడ్పీ ఆఫీసుకు బస్సులో బయలుదేరి ప్రక్క ప్రక్కన కూర్చొన్న మంత్రుల ద్వయం.




జడ్పీ ఆఫీసుకు బస్సులో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన జడ్పీటిసిలు



జడ్పీ ఛైర్మన్‌గా ఎన్నికైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర.



జడ్పీ హాలులో ప్రమాణానికి ముందు కూర్చున్న తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికైన జడ్పీటీసిలు.



జడ్పీ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన మర్రిపాడు జడ్పీటిసి రాణా చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర.



పదవీ ప్రమాణానికి ముందు జడ్పీహాలులో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన జడ్పీటీసిలు.



జడ్పీ ప్రాంగణంలో జనార్దనరెడ్డితో జిల్లా కలెక్టర్ రవిచంద్ర మాట - మంతి.

సినిమా

సమీరారెడ్డి సాహసాలు

దేహ ప్రదర్శనలో బాలీవుడ్, టాలీవుడ్‌లో లెక్కలేనన్ని అవకాశాలు పొందుతున్న హీరోయిన్ సమీరారెడ్డిని సాహసి అనాలి. తెలుగులో వర్ధమాన హీరో ఎన్టీఆర్‌తో ఆమె పెనవేసుకొని తిరుగుతుందన్న ప్రచారం బాగా జరుగుతున్నా సమీరారెడ్డిలో ఎలాంటి అదురూ, బెదురూ లేదు. ఈ వ్యవహారమే కాదు సినిమాల్లో రిస్కీషాట్స్‌లో కూడా లెక్కలేకుండా నటిస్తుందామె. తెలుగులో 'అశోక్'తో బాటు హిందీలో రానున్న గులామీ, నక్ష సినిమాల్లోనూ ఆమె కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో డూప్ లేకుండా నటించింది.

తెగువగల హీరోయిన్

గులామీలో ఆమె గుర్రపు స్వారీ చేస్తుంది. మొదట్లో గుర్రపు స్వారీ నేర్చుకోవడం కాస్త కష్టమనిపించింది. రెండుసార్లు గుర్రం మీద నుంచి క్రింద పడ్డాను. అయినా పట్టుదలతో స్వారీ నేర్చుకున్నా ఇక 'నక్ష' చిత్రంలో అయితే ఊపిరి బిగబట్టే సన్నివేశాల్లో నటించా. ఈ చిత్రంలోనే ఒక సన్నివేశంలో ఎంతో ఎత్తు నుంచి దూకా. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా తన జీవితమే ముగిసిపోయే షాట్ అని చెప్పుకొచ్చింది సమీరా. ఈ తరం హీరోయిన్లలో ఈ మాత్రం తెగువ చూపేవారు అరుదే.

కష్టాన్ని నమ్ముకోమంటున్న శ్రియ

కష్టాన్ని నమ్ముకొన్న వారు జీవితంలో దెబ్బతినరంటుంది హీరోయిన్ శ్రియ. నేను ఒళ్లు దాచుకోకుండా కష్టపడతాను. యువత కష్టపడితే భవిష్యత్తు బ్రహ్మాండంగా వుంటుంది. ఒక లక్ష్యం ఎంచుకోండి. జీవిత లక్ష్యాన్ని సాకారం చేసుకోను అనునిత్యం శ్రమించండి. ముందు మన లక్ష్యం మీద మనకు గౌరవం వుండాలి. అడుగు ముందుకేసి నడుస్తుంటే దూరం తానంతట

తొరవ 11వ పేజీలో



ప్రేమించాను నిన్నే'లో ధనుష్, శ్రీదేవి

చూపిస్తా... చూడండి!

టీవి యాంకర్, మోడల్‌గా కనిపించిన మధుశాలినికి వెండితెరపై లేటుగా అవకాశాలొచ్చాయి. నా ప్రాణం కంటే ఎక్కువ, ఒక వి'చిత్రం' చిత్రాల్లో మధుశాలిని నటించినా కితకితలు చిత్రంలో నరేష్ ప్రియురాలి పాత్ర ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టింది. కితకితలు చిత్రంలో పాటలు లేవని ఆగంతకుడులో తన మేని వంపుల ప్రదర్శనతో కుర్రకారు గుండెలకు గాలం వేస్తానంటుంది.

మధుశాలిని తెగింపు

పాపం... సంధ్య

ప్రేమిస్తే చిత్రంతో తమిళ, తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకొన్న సంధ్య, తన దృష్టినంతా తమిళ, మలయాళ చిత్రాలపై పెట్టింది. ఈ మధ్య మలయాళ నటుడు పృథ్వీరాజ్‌తో నడిపిన ప్రేమ వ్యవహారం బయట పడింది. ఇటీవలే ముక్కుకు ఆపరేషన్ చేయించుకొన్న సంధ్య, పదవ తరగతి పరీక్షలు వ్రాసి చదువు

తొరవ 11వ పేజీలో

దుబాయ్ ప్రియుడు

ప్రేమ గుడ్డిది. దానికి హద్దుల్లేవు అంటారు. సప్త సముద్రాలు దాటినా ప్రేమ కోసం పరిగెత్తిన రాజులు కథలు రాణుల పురాణాలు చాలానే వున్నాయి. నటి సింధు తులాని ప్రేమ కూడా తీరాలను దాటింది. దుబాయ్ బేస్డ్ బాయ్‌ఫ్రెండ్ దొరికాడు. ఆయనతోనే తెగ కాలక్షేపం చేస్తుంది. మొన్నటి వరకు టపటపా సినిమాల్లో బుక్ అయిన సింధుతులానికి మళ్లీ గ్యాప్ వచ్చింది. ఎందుకని ఆరాతీస్తే కేరాఫ్ దుబాయ్ అని తేలింది. ఆమె నటించిన సినిమాలు చూసి మనసు పారేసుకున్నాడట

సింధుతులానిని ఇష్టపడ్డాడు

దుబాయ్ ప్రేమికుడు. ఈమధ్య దుబాయ్‌కు వెళ్లి ఏవో ప్రోగ్రామ్స్ ఇవ్వడం కొంతమంది నటీమణులకు పరిపాటి అయింది. ఆ రూట్‌లోనే ఓసారి దుబాయ్ వెళ్లింది సింధుతులాని. అక్కడ ఈ ప్రేమికుడు దొరికాడు. మరి ఈ దుబాయ్ ప్రేమ ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

నటిస్తానంటోన్న కరిష్మా

కొద్ది కాలం పాటు జర్మనీలో తన భర్త సంజయ్‌కపూర్‌తో గడిపి వచ్చిన కరిష్మాకపూర్ ఇక నుంచి సినిమాల్లో నటించడానికి సిద్ధమని చెప్పింది. వివాహం తర్వాత భర్తతో కొన్ని వివాదాలు ఏర్పడ్డాక తిరిగి రావడం ఇదే ప్రథమం. తన సోదరి తిరిగి రావడం చాలా సంతోషంగా వుందని కరీనాకపూర్ చెబుతుంది. ఈ మధ్యనే ఓ ఇంటర్వ్యూలో 'తన సోదరికి ఫ్రీడం వచ్చిందనీ, కుమార్తె కూడా ఆమెతోనే వుంటుందని' చెప్పింది. అసలు గొడవేంటని అడిగితే... అంతా మీకు తెలుసంటూ... రొటీనే కదా మగాళ్ల బుద్ధులు అంటూ... ఆయన ప్రవర్తన సరైంది కాదు. అక్క వివాహ జీవితం కష్టంగా సాగింది, అతనొక విచిత్రమైన వ్యక్తని అందరికీ చెప్పింది.

అయ్యో అంకిత

సినిమా పరిశ్రమలో ఓడలు బళ్లు కావడం...బళ్లు ఓడలు కావడం మామూలే. ఒకప్పుడు బాలకృష్ణ, ఎన్టీఆర్ సరసన నటించిన హీరోయిన్ అంకిత పరిస్థితి పరిశ్రమలో అధ్వాన్నమై పోయింది. బి గ్రేడ్ హీరోగా చెప్పుకోవాల్సిన శివాజీ సరసన సీతారాముడులో నటించిన అంకిత

జూనియర్ల ప్రక్కన రెడీ

వేషాల కోసం పేరు, ఊరులేని హీరోలు సంతోష్, సుందర్‌ల ప్రక్కన నటించను ఓకె అంది. ఇంకా విడుదల కాని సీతారాముడు చిత్రంలో తాను చేసిన అంగాంగ ప్రదర్శన తనకు మరికొన్ని చిత్రాలు తెచ్చి పెడుతుందన్న ఆశ అంకితలో వుంది. ఈ ఆశ నిరాశ కాకూడదని కోరుకొందాం.



జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా సమస్యలపై అవగాహన; జిల్లా అభివృద్ధిపై నిరంతర తపన; పార్టీ పట్ల భక్తి, విశ్వాసం; కార్యకర్తల పట్ల అనురాగాన్ని నింపే విశిష్ట నాయకురాలు

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారి

పుట్టిన రోజు పండుగ మాకు పర్వదినం. ఆమె నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ...



జన్మదిన శుభాకాంక్షలతో...

వెందోడు సాజన్య
మండలాధ్యక్షురాలు, బాలాయపల్లి

వెందోడు మధుసూధనరెడ్డి
ఛేర్మన్, వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ





జన్మదిన శుభాకాంక్షలు

పదవులతో నిమిత్తం లేకుండా ప్రజల్ని పలకరించే ఆప్తులరులు
ఏ సమయంలో పిల్చినా పలికి అవసరం తీర్చే ఆత్మీయులరులు
జిల్లా అభివృద్ధికి తొపత్రయపడుతున్న సేవకులరులు
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు
శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారికి
మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు..
ఇటువంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..



S.S. డీలక్స్ ప్రిక్యూర్డ్ ప్రాసెస్
బైపాసురోడ్డు, గూడూరు, చిల్లకూరు - 524 412
ఫోన్ : 08624 - 202025

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు

కె.మధు
మేనేజింగ్ పార్టనర్

వారఫలాలు

15.07.2006 నుండి 21.07.2006 వరకు రవి మిథున కర్కాటకాల్లో, కుజుడు సింహంలో, బుధుడు కర్కాటకంలో, గురుపు తులలో, శుక్రుడు మిథునంలో శని కర్కాటకంలో రాహువు మీనంలో కేతువు కన్యలో సంచరిస్తారు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

అన్ని అనుకొన్నట్లు చేస్తారు. గృహ నిర్మాణ కార్యాలు పూర్తి చేస్తారు. భార్యా భర్తల మధ్య గొడవలుంటాయి. వృత్తిలో సమస్యలుంటాయి. కుటుంబంలో శుభ కార్యాలు జరుగవచ్చు. శరీరారోగ్యం బాగుంటుంది. ప్రయత్నాలన్నీ సత్ఫలితాన్నిస్తాయి. సంతాన మూలక ఆనందం బాగుంటుంది. లావాదేవీలు లాభిస్తాయి. అప్పులు తీరు స్తారు. వృత్తిలో పని భారం తక్కువ. మిత్రుల సాయం ఉంటుంది. ఉన్నత పదవి, కీర్తి పొందగలరు. విద్యార్థులకు విజయం తథ్యం. 19, 21తేదీలు అనుకూల దినాలు. ఆది, గురు వారాల్లో జాగ్రత్తగా మసలుకోవాలి.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

ఇతరుల సాయం లభించదు. సోదరుల మూలంగా కష్టాలు. రానిబాకీలు తిరిగి వస్తాయి. కొత్త పరిచయాలు ఏర్పడుతాయి. అధికారుల సాయం అందివస్తుంది. ఊహించని ధనాదాయం వల్ల వస్తువులు, ఆభరణాలు కొంటారు. బంధు మిత్రుల సహకారం ఉంటుంది. వృత్తిలో గౌరవం మర్యాదలు దక్కుతాయి. కళాకారులకు కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. విద్యార్థులకు యోగకాలం. స్త్రీలకు మంచి అవకాశాలుంటాయి. 17తేది అనుకూల దినం. శని, శుక్ర వారాలు మంచివి కావు.



మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కోపం ఆవేశం తగ్గించుకోవాలి. భార్య భర్తల సంబంధం బాగుంటుంది. విదేశీ సంబంధాలు కుదురుతాయి. కార్య సిద్ధి, బంధుమిత్ర సుఖము ధనలాభము సంతోషముంటుంది. సంతానానికి వివాహాలు జరుగవచ్చు. పెట్టుబడి పెట్టవచ్చు. భాగస్వాములు కూరుతారు. అధికారుల ఆదరం ఉంటుంది. ధనాదాయం బాగుంటుంది. లావాదేవీలు చక్కగా ఉంటాయి. స్త్రీలకు ముఖ్యమైన మార్పు లుంటాయి. విద్యార్థులకు, రాజకీయులకు మంచి కాలం. అనుకూల దినం 17తేది. ఆది, బుధ వారాలు మంచిది కాదు.



కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

మహాత్ముల ఆశీస్సులు లభిస్తాయి. రియల్ ఎస్టేట్స్ వ్యాపారం కలసివస్తుంది. సోదరులతో విరోధం ఏర్పడవచ్చు. వ్యాపార రంగంలోని వారికి బాగుంటుంది. కొత్త ఒప్పందాలు చేసుకొంటారు. ఉద్యోగంలో భారం ఎక్కువ. అతి శ్రమ, ఖర్చులు మనఃశాంతిని దోచుకొంటాయి. భార్యా భర్తల మధ్య సంబంధం చక్కగా ఉండదు. లావాదేవీలు జాగ్రత్త. వృత్తిలో మార్పు. ధనలోప అవకాశాలున్నాయి. విద్యార్థులు రాజకీయ నాయకులు జాగ్రత్త. కొత్త ప్రయాణాలు కలసిరావు. 16, 17తేదీలు చంద్రాష్టమం. 21తేది జాగ్రత్త.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ప్రతిపని ధైర్యంగా చేసుకుంటూ వెళ్తారు. ఆగిపోయిన పనులు ఒకకొలిక్కి వస్తాయి. భోజన సౌఖ్యము, ఆరోగ్యము ధనలాభాలుంటాయి. ప్రయాణమూలకంగా ధనవ్యయం. గొప్పవారి సాయంతో అన్ని పనులు సాధిస్తారు. తల్లి తండ్రులతో గొడవలు, మాతృ మూలక వ్యయం ఉంటుంది. ప్రభుత్వ అనుకూలంతో వృత్తిలో శత్రువులు దూరమవుతారు. ఆరోగ్య విషయం జాగ్రత్త. పైత్య సంబంధ రోగాలు బాధిస్తాయి. లావాదేవీలలో జాగ్రత్త అవసరం. కళాకారులకు కష్టనష్టాలు ఎదురౌతాయి. విద్యార్థులకు కొంత ఆందోళన ఉంటుంది. మంగళ, గురు వారాలు మంచిది కాదు. 16, 17తేదీలు చంద్రాష్టమం.



కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ధనలాభం ఉంటుంది. జీవిత భాగస్వామి సహాయ సహకారాలుంటాయి. కోపం తగ్గించుకోవాలి. విదేశీయుల సాయంతో ధనం ప్రాప్తిస్తుంది. సోదరులు కలసివస్తారు. బంధువుల మూలంగా తలనొప్పి ఉన్నా మంచి సేవకులు లభిస్తారు. అప్పులు వసూలౌతాయి. వృత్తిలో మీదే పై చెయ్యి. మిత్రుల సాయంతో మీ సామర్థ్యం బహిర్గతమౌతుంది. వాహనయోగము, దాంపత్య సుఖము, బంధుమిత్ర సందర్శన సౌఖ్యాలతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. లావాదేవీలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలు ఆనందంగా కాలం గడుపుతారు. 18,19 తేదీలు చంద్రాష్టమం. 21తేది అనుకూల దినం. గురు, శుక్ర వారాలు మంచిదికాదు.

పంచాంగం

17తేది సోమవారం దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం.

పంచాంగం

26-06-2006 నుండి 27-7-2006 వరకు ఆషాఢమాసం. అన్నప్రాశన, సీమంతం, వధూవర దర్శనం, క్రయ విక్రయాలు మొదలైనవి చేసుకోవచ్చు. ఇతర శుభకార్యాలకు ముహూర్తాలు లేవు.

జులై తిథులు

15 శని పంచమి సా.6.06గం.ల వరకు
16 ఆది షష్ఠి ప. 3.32గం.ల వరకు
17 సోమ సప్తమి ప.1.27గం.ల వరకు
18 మంగళ అష్టమి ప.11.38గం.ల వరకు
19 బుధ నవమి ఉ.10.11గం.ల వరకు
20 గురు దశమి ఉ. 9.07గం.ల వరకు
21 శుక్ర ఏకాదశి ఉ. 8.25గం.ల వరకు

ఏ.ఎం.గోపాలాచారి, ఫోన్:2306275



తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

హఠాత్తు పరిమాణాలు సంభవిస్తాయి. కోర్టుకేసులు గెలుస్తారు. గృహ నిర్మాణాలు చేపడుతారు. ఇతరులకు సాయం చేస్తారు. లాభదాయకమైన వ్యాపారం చేస్తారు. ఆరోగ్యలోపం కొద్దిగా ఉంటుంది. కుటుంబ సమస్యలు ఉంటాయి. అధికార వర్గంతో లాభము, దేహబాధలు, వ్యాపారులకు సామాన్య ధనప్రాప్తి కలుగును. వృత్తిలో ఇతరులతో మంచిగా నడుచుకోవాలి. విద్యార్థులకు ఇది మంచి కాలం కాదు. కుటుంబ కలహాలు, మానసిక బాధలు కలుగుతాయి. 17తేది అనుకూల దినం. 20, 21 తేదీలు చంద్రాష్టమం. సోమ, గురు వారాలు మంచిది కాదు.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)


తెలివిగా అన్ని పనులు చేస్తారు. కష్టాలుతొలగుతాయి. కుటుంబంలో చిన్న చిన్న గొడవలుంటాయి. సంతానమూలకం ఆనందం బాగుంటుంది. గృహాభివృద్ధి ఉంటుంది. స్నేహితుల మూలకంగా ధనలాభం ఉంటుంది. వృత్తిలో ఊహించని మంచి మార్పులుంటాయి. నష్టాలు, మోసాల నుండి మిముక్తి ఉంటుంది. జీవిత భాగస్వామి ఆరోగ్యం లోపిస్తుంది. కొత్త ప్రయత్నాలు మంచిది కాదు. సోమరితనము, ధనవ్యయము, వృత్తి యందు ధనలోపం మిమ్మల్ని బాధిస్తుంది. అప్పులు చేయవలసి వస్తుంది. లావాదేవీలలో జాగ్రత్త అవసరం. విద్యార్థులు చాలా కష్టపడాలి. భాగస్వామ్యం చక్కగా ఉండదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మసులుకోవాలి. 19తేది అనుకూల దినం. ఆది, గురువారాలు మంచిది కాదు.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

అధిక ఖర్చులు ఎదురౌతాయి. వాద ప్రతివాదాలకు దూరంగా ఉండడం మంచిది. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పెద్దవారి ఆదరం ఉంటుంది. అప్పుల సమస్యలుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. అధికారుల నుండి జాగ్రత్త. ఆదాయం, ఖర్చులు సమానంగా ఉంటాయి. కుటుంబంలో సమస్యలు తొలగుతాయి. శుభకార్య లాభములు, యత్న కార్యసిద్ధి. కన్నె పిల్లలకు వివాహ అవకాశాలు దూరమౌతాయి. లావాదేవీలు కొంత మేలు. కొంత కష్టపడాలి. విద్యార్థులకు కొంత మేలు. స్త్రీలకు వృత్తిలో కొన్ని సమస్య లెదురవుతాయి. 15తేది అనుకూల దినం. శని, శుక్ర వారాలు జాగ్రత్త.



మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

మానసికఆందోళన నుండి విముక్తి లభిస్తుంది. మిమల్ని నమ్మని కొందరు మీ ఋజుప్రవర్తనను పొగుడుతారు. జీవిత భాగస్వామితో, బంధువులతో గొడవలు తొలుగుతాయి. సంతానమూలకంగా ఆనందం. ఆభరణాలు కొంటారు. ధనాదాయం కలదు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు బాగుంటాయి. భాగస్వామ్యంలో గొడవలు తొలుగుతాయి. లావాదేవీలలో ఇచ్చి పుచ్చు కునే సంబంధాలు బాగుంటాయి. వృత్తిలో పనిభారం తగ్గుతుంది. విద్యార్థులు ఆట పాటల్లో రాణిస్తారు. వివాహ అవకాశాలుంటాయి. 19తేది అనుకూల దినం. శని, మంగళ వారాలు మంచిది కాదు.



కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆరోగ్యవృద్ధి, సంతాన మూలకంగా ఖర్చులుంటాయి. గృహనిర్మాణం జరుగుతుంది. అప్పులు ముడుతాయి. కుటుంబంలో సమస్యలు తీరుతాయి. ఋణబాధలు తీరుతాయి. వివాహ అవకాశాలుంటాయి. బంధు, మిత్రుల సహకారం ఉంటుంది. పెద్దల సహకారంతో పనులు జరుగుతాయి. వాహనలాభం, ఆస్తిగొడవలు తొలగుతాయి. పెట్టుబడి పెడతారు. మంచి భాగస్వాములు లభిస్తారు. అసాధ్యాన్ని సాధిస్తారు. ఆరోగ్యం చక్కగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. అవసరానికి డబ్బు చేతికి అదుతుంది. కళాపిపాసులకు మంచి అవకాశాలుంటాయి. శని, శుక్రవారాలు మంచిది కాదు.



మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

అన్ని పనులు అనుకూలంగా సాగుతాయి. చురుకుగా పని చేస్తారు. దైవ పూజల్లో పాలు పంచుకొంటారు. మాతృ, బంధు మూలకంగా గొడవలుంటాయి. సంతాన మూలకంగా ఇబ్బందులు ఉంటాయి. సేవకులతో జాగ్రత్త. మీ రహస్యాలు బైటపెడతారు. కొత్తవ్యాపారాలు మొదలు పెట్టవద్దు. పై అధికారులతో బాధ తొలగుతుంది. సమస్యలు తొలిగే రోజులు. 19తేది అనుకూల దినం. వివాహ విషయాల్లో ఆటంకాలుంటాయి. రాజకీయులకు సమస్యలుంటాయి. వృత్తిలో అతి జాగ్రత్త అవసరం. వృత్తిలో భారం ఎక్కువ. ధనాదాయం తక్కువ. జీవిత భాగస్వామితో గొడవలుంటాయి. ఆరోగ్య లోపం ఖర్చులు ఉంటాయి. ఆది, గురువారాలు మంచిదికాదు.

జనవాణి

3వ పేజీ తొరవ

శేడాతో గెల్చింది. విష్ణ రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాటి నుంచి అల్లూరులో ఆయనకు తిరుగులేదు. అక్కడే ఆయనకు ఎదురుగాలి వీయడం ఆశ్చర్యకరం. ఇక నైనా విష్ణ మారాలి. పోగొట్టుకొన్న ప్రజాభిమానాన్ని పౌర సంబంధాలు మెరుగు పర్చుకోవడం ద్వారా తిరిగి పొందాలి.

నెల్లూరు *టివి నారాయణ*

కాంగ్రెస్ గెలిచిందా?

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెల్చినట్లు సంబరాలు చేసుకొంటుంది. అసెంబ్లీ ఎన్నికల కన్నా ఆ పార్టీకి ఓట్లు తగ్గినాయన్న విషయాన్ని గ్రహించక ఎమ్పీపి, జడ్పీ ఛేర్మన్ పదవులను డబ్బులు కుమ్మరించి కొనేశారు. ఉచిత విద్యుత్ వల్ల సామాన్య రైతులు పెద్దగా లబ్ధి పొందలేదు. సీటి పీరుదల ప్రాజెక్టుల వల్ల ప్రభుత్వంలో వున్నారు, కాంట్రాక్టర్లు లబ్ధి పొందారు. జిల్లాలో పొవలా పడ్డికి రుణాలు ఎంత మందికిచ్చారు. పీడలకు ఈ ప్రభుత్వం చేసింది శూన్యం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయం గ్రహించి నడిస్తే మంచిది.

కొడవలూరు *డా॥కె.పెంచలయ్య*

పాత జ్ఞాపకాలు మెదిలాయి

నేను 'జమీన్‌రైతు'ను క్రమం తప్పకుండా చదువుతాను. జూన్ 30తేది సంచికలో కమ్యూనిస్టులకు కులమేది? అంటూ వ్రాసిన సంపాదకీయం బ్రహ్మాండం. అదే సంచికలో ప్రచురితమైన తిక్కనపీఠంలో రచయితలు రాజకీయుల్ని తలపిస్తున్నారంటూ వ్రాసిన వివరాల్లో వాస్తవముంది. ఈ సమీక్షలో స్వర్గీయ బంగోరె గూర్చి వ్రాశారు. ఆయన మరణం అప్పుడప్పుడు గుర్తొచ్చి చాలా బాధ కల్గుతుంది. 50 ఏళ్ల క్రితం ఈ వారం శీర్షికలో వ్రాసిన సంగతుల్లో కొన్ని విషయాలు చదివి పాత జ్ఞాపకాలు మనసులో మెదిలాయి. ప్రపంచంలో ఎక్కడున్నా 'జమీన్‌రైతు'లో సంగతులు చదువుతుంటే నెల్లూరులో వున్నట్లుం టుంది. 75ఏళ్ల పైబడి ఒక పత్రిక అవిచ్ఛిన్నంగా నడవడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన విషయమే.

ఎలమంచిలి *డా॥మానేపల్లి*

ప్రజాస్వామ్యం ఖూనీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలక, ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యాన్ని నిట్ట నిలువునా ఖూనీ చేసి పారేశాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకోను సామదాన దండోపాయాలతో పాటు, మందు, డబ్బు, చీరలు, ముక్కు పుడకలు నజరానాగా ఇచ్చాయి. ఈ వ్యవహారాలన్నీ చూస్తుంటే రాజకీయ వ్యవస్థ దిగజారుతుందా... ఓటరు దిగజారుతున్నాడా అనే విషయం అర్థం కావడం లేదు. ఈ పద్ధతిలో ఎన్నికలు జరగడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతిని పోతూంది.

నెల్లూరు *ఎం.విజయారావ్*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తొరవ

క్రింది దానాలు చేయుటకు వాగ్దానం చేయడం ప్రశంసనీయం.

నెల్లూరు పెద్దాస్పత్రిలో – ప్రసూతి వార్డు, కంటి చికిత్స వార్డు, క్యాన్సర్ లేక కుష్ఠు చికిత్సకొక వార్డు యివి తన తల్లి పేర రూ.80వేలలోను.

జూబిలీ ఆస్పత్రి అభివృద్ధికి తన భార్య సుమిత్రమ్మ పేర రూ.30/- వేల లోను.

సాయిబాబా మందిరం రూ.10వేల లోను.

క్షయాస్పత్రిలో తన అవ్వ పేర రూ.20/- వేలలోను. (యిది పని సాగుతున్నది)

తిరుపతిలోని గాని, యిక్కడ గాని సత్రానికి రూ.10/-వేలలోను.

గిల్టు సర్వీస్ వారికి రూ.3750/-లోను, బాలానందం సంఘం వారికి రూ.6250/-లోను కట్టడాలు నిర్మించి యిచ్చుటకు వాగ్దానములు చేసినందులకు ధన్యవాదాలు.

షుమారు 2లక్షల దాకా ప్రస్తుతం దానధర్మాల క్రింద ఖర్చుబెట్ట సంకల్పించడం ముదావహం.

వీరి పెదతండ్రి గారిని గూర్చి వేదం వెంకటరాయశాస్త్రుల వారు – 'సాధు సంఘ శిరసా' అన్నారు. మేము యీ లక్ష్మీనరసారెడ్డి గారిని గూర్చి 'దాన ధర్మ శిరసా' అంటాము మీరు అనుమతిస్తే.

మా సూచనలు తర్వాత అందిస్తాం.

ఏ.సి.రెడ్డికి విందు

ఏ.సి.రెడ్డి ఛేర్మన్ అయిన ఒక ఋణము లోపల యిన్సూరెన్సు కోటారెడ్డి గారు మంచి విందు చేశారు. పరిమిత మైన రుచిగల మాంసాహారంతోను, అన్సారీ యింగ్లీషు ఉపన్యాసంతోను, మహబూబ్‌ఖాన్ తెలుగు సంభాషణతోను, మునిసిపాలిటీ అంత భారం గల పూలమాలతోను, విందు రాణించింది. ఏ.సి.రెడ్డి నగరాభివృద్ధి వివరాలను విశదీకరిస్తూ, ఎన్నికల అనంతరం అన్ని పార్టీలు సమైక్యంగా కృషిజేసే యాహ్వాలీ సాంప్రదాయాన్ని తాను గూడా అనుసరిస్తానన్నారు.

– పొదుడు.

సమీక్ష
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354

సిటీ బస్సులు

4వ పేజీ కొరవ

చిన పెళ్లి ఆగిపోయింది. ఈ సంఘటన హుర్వావరాలిలా వున్నాయి. ఆత్మకూరుకు చెందిన ముస్లింలు నెల్లూరు షాదీమహల్‌లో పెళ్లి పెట్టుకొన్నారు. పెళ్లికొడుకు గుర్రంపై ఊరేగింపుకు బయలు దేరాడు. నౌరంగ్ మేళం, మద్యం మత్తుకు పెళ్లి బృందంలోని సభ్యులు రోడ్డుపై చిందుకు మళ్లికొన్నారు. అటువైపుగా కారులో వచ్చిన మైనార్టీ కాంగ్రెస్ నేత సమి దారివ్వ మని చాలాసేపు హారన్ మోగించాడు. పెళ్లి బృందం దారివ్వక పోగా కారుపై పడి దబదబ బాదారట. దీంతో కోపోద్రిక్తుడైన సమి కారు దిగి ఏమిటీ న్యూసెన్స్ అనగానే...అతన్ని గుర్తుపట్టక పోగా మూకుమ్మడిగా దాడికి దిగారు. ఒంటరిగా వున్న సమి ఆ సమయంలో ఏమీ చేయ లేక, జెండావీధి సెంటర్‌కు వెళ్లగా, ఆయన్ను చూసిన అనుచరులు విషయం తెలుసు కొని రెచ్చిపోయారు. షాదీమహల్‌కు వెళ్లి పెళ్లి బృందంలో దొరికిన వారిని దొరికి నట్లు చితకబాదారు. దీంతో పెళ్లికి వచ్చిన వారంతా ప్రాణ భయంతో పరుగులు తీశారు. నిఖా నిలిచి పోయింది. బిర్యానీ డేక్షాలు బోసిపోయాయి. విషయం తెలు సుకొన్న వన్‌టౌన్ పోలీసులు రంగంలోకి దిగి సమిపై దాడికి దిగిన వ్యక్తులను అరెస్ట్ చేశారు. పెళ్లి బృందంలోని కొందరు పెద్దలు వచ్చి సమిని ప్రాధేయపడడంతో నిఖా ఖానీ జరిగిపోయింది. పెళ్లిళ్ల ఊరేగిం పులు, పార్టీల ప్రదర్శనలు, సంఘాల ధర్నాలతో ప్రతినిత్యం నెల్లూరు ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారు. అందరూ సమి అనుచరుల్లా కొట్టగల శక్తి మంతులు కాదు కదా?

దొంగలు

4వ పేజీ కొరవ

నిధులు దుర్వినియోగమవుతున్నాయి. దీని మూలంగా స్పోర్ట్స్ హాస్టల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు తోడు క్రీడాకారుల్లో ఉత్సా హం తగ్గిపోతుంది. జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విభాగాల నుంచి నిధు లందుతాయి. బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, యోగా, ఖోఖో, కబడ్డీ క్రీడలలో క్రీడాకారులు ప్రావీణ్యం సాధిం చేందుకు అవసరమైన సౌకర్యాలన్నీ అం దుబాటులో వున్నా వుపయోగించేవారు లేరు. 17.5 ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం, హాస్టల్ వసతి, భవనాలు, చక్కని వాతా వరణ మున్నా ఇక్కడి హాస్టల్‌లో వుండి వివిధ క్రీడల్లో శిక్షణ పొందే వారి కడుపులు కొడు తున్నారు. ఇక్కడ శిక్షణ పొందే క్రీడా కారులకు మెనూ ప్రకారం భోజనంలో సోమవారం బీఫ్, మంగళవారం చేపలు లేదా చికెన్, బుధవారం బీఫ్, గురువారం చికెన్, శుక్రవారం బీఫ్, శనివారం శాకా హారం, ఆదివారం మటన్ పెట్టాల్సి వుం డగా వీరి కడుపులు మాడుస్తున్నారు. ఇద్దరు వంట వాళ్లుంటే నలుగురు వున్నట్లు బిల్లు డ్రా చేసి స్వాహా చేస్తున్నారు. ఇం డోర్ స్టేడియం నిర్మాణానికి 90 లక్షలు ఖర్చు పెట్టినా పూర్తికాక పోవడానికి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిర్లక్ష్యమే కారణమని ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. జిల్లా కలెక్టర్ కూడా క్రీడల్లో ప్రావీణ్య మున్న వ్యక్తి. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా స్పోర్ట్స్ అథారిటీని చక్కదిద్దాల్సి వుంది.

భలే గిరాకీ

4వ పేజీ కొరవ

లెక్కలకు, టీచర్ పోస్టులకు దరఖాస్తు చేస్తున్న వారి సంఖ్యకు పొంతన కుదరడం లేదు. ఎంప్లాయిమెంట్ ఆఫీసులో బియిడి, సెకండరీగ్రేడ్ చదివి రిజిష్టర్ చేయించు కొన్న వారి సంఖ్య కేవలం 3451 మందే. కాని 8తేది నాటికే 6,444 మంది ఈ పోస్టులకు దరఖాస్తు చేశారు. డియస్సీలో ఎంపికైన వారు రెండేళ్లు అప్రెంటీస్ టీచ ర్‌గా 1500 రూపాయలు నెలవారీ స్టయి ఫండ్‌తో పనిచేయాలి. ఆ తర్వాతనైనా ప్రభుత్వ స్కేలుతో జీతం వస్తుందన్న ఆశతో టీచర్ పోస్టుల సాధనకు నిరుద్యోగులు తెగబడుతున్నారు. నెల్లూరు జిల్లాలో లేపన లైజేషన్ పేరిట పలు స్కూళ్లు రద్దు చేయ డంతో టీచర్ పోస్టుల సంఖ్య బాగా తగ్గి పోయింది. ప్రభుత్వం ప్రతి ఏడాది టీచర్ పోస్టులు భర్తీ చేస్తే వీటికి ఇంత డిమాండ్ వుండదు. పోస్టుల భర్తీలో సీనియారిటీ ప్రాతిపదికన తీసుకోక పోవడంతో ఏడాది క్రితం టెటిసి చదివిన విద్యార్థులకు మాత్రమే ఈ పోస్టులొస్తున్నాయి.

రాజ్యలక్ష్మమ్మ

5వ పేజీ కొరవ

అన్ని మండలాల్లో మెజార్టీ ఎమ్పీటీసి స్థానాలు గెలవడంతో పాటు దక్షిలి మండ లాధ్యక్షునిగా ఇ.చెంచయ్య, బాలాయపల్లిలో వి.సొజన్య, వెంకటగిరిలో డి.సుబ్బయ్య, ఓజిలిలో ఇందిరమ్మలను ఎంపిక చేయ డంలోనూ రాజ్యలక్ష్మమ్మ చాణక్యం ప్రదర్శిం చారు. ఇటీవల ఎన్నికలు జరిగిన మునిసి పాలిటీ, సహకార, నీటి సంఘాలన్నీ కాం గ్రెస్ పార్టీ గెల్చుకోవడంలో రాజ్యలక్ష్మమ్మకు ఇక్కడ తిరుగులేదని తేలింది. ఆమెను తరచూ విమర్శించే ప్రత్యర్థులకు ఈ ఫలి తాలు నోటమాట రాకుండా చేసి వుం టాయి.

స్టూడెంట్

5వ పేజీ కొరవ

స్వామికి సత్యనారాయణరెడ్డి అనుకూ లంగా వున్నాడన్న ఆలో చనతో సూళ్లూరు పేట ఎమ్మెల్యే నెలవల ఒక సందర్భంలో కామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పటి నుంచి వీరిద్దరి మధ్య మనస్పర్థలు పెరి గాయి. ఆ తర్వాత మద్యం వ్యాపారం, నాయుడుపేట మార్కెటింగ్ కమిటీ ఛేర్మన్ నియామక విషయంలోనూ ఇద్దరి మధ్య అంతరం పెరిగింది. ఈ నేపథ్యంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ



నెల్లూరు నోబుల్ సదస్సు టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో అరుణ పర్యంపై ప్రసంగించిన మల్లప్రగడ శ్రీమన్నారాయణరు సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు రాజ్యలక్ష్మి, గుర్రం విద్యావతి, దుర్గాభ్యాలక్ష్మి తదితరులున్నారు.

చేసిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని నెలవల పాత కక్షలను దృష్టిలో వుంచుకొని తనదైన శైలిలో రాజకీయం నడిపి ఓడిం చారు. సూళ్లూరుపేట నియోజక వర్గంలోని తాళ్లాయిపాడు, రోననూరు, చావాలి సెగ్మెంట్లలో టిడిపికి 1278 ఓట్లు మెజార్టీతో వచ్చాయి. అదే మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. సత్యవేడు నియోజక వర్గంలో చేరిన ఏడు ఎంపిటీసి స్థానాలలో అంతోఇంతో కాంగ్రెస్‌కు మెజార్టీ లభిం చింది.

చూడండి

9వ పేజీ కొరవ

మానేసింది. సినిమాలతో మంచి వుద్యో గం దొరికిందని సంబరపడిపోయింది. కానీ కథ అడ్డం తిరిగింది. ప్రస్తుతం అవ కాశాలు తగ్గిపోవడంతో సంధ్యకు బెంగ పట్టుకొంది. ఆమె తల్లి తను నడుపుతున్న బ్యూటీపార్లర్‌ను కూడా అటకెక్కించిందట. తండ్రి మాత్రం బ్యాంక్‌కు పెట్టిన సెలవులు రద్దు చేసుకొని డ్యూటీకి వెళ్తున్నాడట. సం ధ్యపై ఆమె కుటుంబం ఎంతగా ఆధార పడిందీ ఈ విషయాలు రుజువు పరు స్తున్నాయి.

సమీరారెడ్డి

9వ పేజీ కొరవ

అదే తరుగుతుంది. మనం నడిచే దారిలో ముళ్లు గుచ్చుకొన్నా లెక్కచేయకూడదు. అప్పుడే లక్ష్య సాధన సులువవుతుందం టుంది. 'శివాజీ'లో రజనీకాంత్ సరసన వేషం, లక్స్‌పోపులకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించే అవకాశం రావడంతో శ్రీయ మాటల్లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 118/2005

ఆంధ్రాబ్యాంక్,
స్టోన్‌హౌస్‌పేట బ్రాంచి, నెల్లూరు... వాది

Vs


1. పెనుగొండ లక్ష్మన్న మరియు ఒకరు... ప్రతివాది

To, P.రామన్న, లైసెన్సెస్ ఇన్ ఎ.పి.ఎస్.ఎల్‌క్ట్రిసిటీ బోర్డు, జలదంకి, నెల్లూరు జిల్లా... 2వ ప్రతివాది

దావానమన్లు

పై నెంబరున వాది పై కోర్టులో మీపై దావా మొత్తము రూ.36,808/- ప్యూచరు వడ్డీ మరియు దావా ఖర్చులు రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి ఉన్నందున పై కోర్టు వారు పై దావాను మీకు నోటీసు నిమిత్తము తేదీ: 27-7-2006కి వాయిదా చేసి ఉన్నారు. ఆ రోజు పగలు 10-30గం॥ పై కోర్టు వారి ముందు మీరు స్వయంగా కాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల పై కోర్టు వారు పై దావాను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

కొండూరు శేషారెడ్డి, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు



Registered : RN 1156/57 No. PLG/NL/9-8/06


ఈనాడుపై యుద్ధం

ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా తమ పట్ల శత్రుభావం తప్ప స్నేహ పూరితంగా ప్రవర్తించని ఈనాడు దినపత్రిక మీద, దాని యజమాని రామోజీరావు గారి మీద పూర్తి స్థాయి యుద్ధం ప్రకటించాలని ముఖ్యమంత్రి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో ప్రధాన దినపత్రిక అన్న గౌరవభావంతో ఇంత కాలం ఈనాడు పట్ల ఎంతో సహనం వహించాము. వార్తలను వక్రీకరించి, లేని పోని అభాండాలతో తమ మీద బురద చల్లుతున్నా సహించాము. ప్రభుత్వ ప్రకటనల విషయంలో వారికి ఏ లోటూ రానివ్వలేదు. పార్టీ పరంగా కానీ, ప్రభుత్వ పరంగా కానీ ఈనాడు దినపత్రికకు ఏడాదికి వంద కోట్ల రూపాయలకు పైగా ప్రకటనలిస్తున్నాము. కానీ ఆ పత్రిక మాత్రం తమను శత్రువులుగా చూస్తున్నది. తమ వినాశనానికి ఎత్తులు వేస్తున్నది. దాన్ని ఇంకా సహించడం అనవసరం; ఈనాడుకు బుద్ధి చెప్పే అవకాశాలు ఏవేవి వున్నాయో అన్నిటినీ అన్వేషించండి అని ఆగ్రహంగా ఆదేశించారట ముఖ్యమంత్రి.

ఈ ఆదేశం అందుకోగానే, ఆర్థిక మంత్రి రోశయ్యగారు తొలి అస్త్రం ప్రయోగించారు. రాష్ట్రంలో చిట్‌ఫండ్ కంపెనీల నిర్వహణ చట్టాన్ని సవరించారాయన. రామోజీరావు ఆర్థిక సామ్రాజ్యానికి పునాది చిట్‌ఫండ్ అన్న సంగతి తెలిసిందే. వెయ్యి కోట్ల రూపాయల పైన టర్నోవర్ కల్గిన మార్గదర్శి చిట్‌ఫండ్‌కు ఆయన యజమాని. దేశ వ్యాప్తంగా చిట్‌ఫండ్ నిర్వహణకు కేంద్రప్రభుత్వం ఒక పకడ్బందీ చట్టం చేసినా, రామోజీరావు శ్రేయస్సు కోసం మన రాష్ట్రంలో ఆ చట్టసవరణ జరగకుండా కాపాడాడు చంద్రబాబునాయుడు. ఇపుడా రక్షణ కవచం తొలగించాలని నిర్ణయించింది రాజశేఖరెడ్డి ప్రభుత్వం. రోశయ్య చేసిన చట్ట సవరణల ప్రకారం, చిట్‌ఫండ్ నిర్వాహకులు చిట్ మొత్తాలను ఫైనాన్స్ సంస్థలకు తరలించకూడదు. ప్రతి చిట్ గ్రూపు విషయంలోను, ఒక నెల మొత్తాన్ని బ్యాంకులో హామీగా వుంచాలి. ఇవి రెండూ మార్గదర్శిని ఇబ్బంది పెట్టే మార్పులే.

దేశంలోని చిట్‌ఫండ్ కంపెనీలన్నిటిలోకి అత్యంత విశ్వసనీయంగా వ్యాపారం చేసే సంస్థ మార్గదర్శి. ఎన్నో చిట్‌ఫండ్ కంపెనీలు ఆర్థిక ఒడిదుడుకులకు లోనైనా

తొరవ 7వ పేజీలో



జన్మదిన శుభాకాంక్షలు

సమస్యల కొండల్ని పిండి చేసి
సంకటముల ఎడారులలో
చైతన్య వాహినులు ప్రవహింపజేసి
మోడువారిన వనాలలో
ఆశల గులాబీలు పూయించి
ప్రజాకోటి జీవన క్షేత్రంలో
ఆనందపు పంటలు పండించి
పేదవారి పెన్నిధిగా పేరుగాంచబట్టే
స్థానిక ఎన్నికల్లో వెంకటగిరిలో
మీకు తిరుగు లేకుండా పోయింది.
ఈ విజయాల వాకిట మీరు
జరుపుకొంటున్న జన్మదినం
మాకెంతో ఆనందదాయకం.
ఈ శుభవేళ... శుభాకాంక్షలతో...




తుంగా దయాకర్‌రెడ్డి
కాంగ్రెస్ నాయకులు



తుంగా ఇందూధర్‌రెడ్డి
జడ్పీటిసి, సంగం



తుంగా గిరిధర్‌రెడ్డి
యువజన కాంగ్రెస్ నాయకులు



శ్రీ దండు సురేంద్రరెడ్డి గారు

జననం: 6-12-1957 మరణం: 8-7-2006

ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి మాకు ఉన్నత స్థాయిని కల్పించి,
మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత వ్యక్తి

శ్రీ దండు సురేంద్రరెడ్డి గారు

8-7-2006తేది శనివారం స్వర్గస్తులైనారు.

పెద్దకర్మ: 20-7-2006తేది గురువారం

నెల్లూరు, బాలాజీనగర్, పుట్టవీధిలోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయదమైనది.

భార్య: **దండు విజయలక్ష్మి**

కుమారుడు: **దండు దిలీప్‌కుమార్‌రెడ్డి**

గమనిక: సమయాభావం వల్ల బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు పత్రికా ముఖముగా తెలియజేస్తున్నాము.

JMM ADS - 94412 06879

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.